కర్నూలు | నంద్యాల వార్త

23 నవంబర్ 2022 బుధవారం పేజీలు 4

గడివేముల పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

- లోన్ యాప్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- శాంతిభద్రతల్లో రాజీ లేదు ; ఎస్పీ రఘువీర్‌రెడ్డి

గడివేముల, నవంబర్22, ప్రభాతవార్త ; నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి మంగళవారం నాడు గడివేముల పోలీస్ స్టేషన్ రికార్డ్స్ వార్షిక తనిఖీల్లో భాగంగా గడివేముల పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గడివేముల పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్‌లోని పలు దస్త్రాల (రికార్డులు) ను పరిశీలించారు. స్టేషన్‌కు సంబంధించిన రికార్డులు సరిగా ఉంచుకోవాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదిదారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని, చట్ట పరిధిలో సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. పోలీసు సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. లోన్ యాప్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రైజ్‌మనీ, గిఫ్ట్ వోచర్స్ కింద రకరకాల లింకులు మెసేజ్ రూపంలో పంపించి ప్రజలను మోసం చేస్తునానరని, సైబర్ నేరాలు ఎక్కువయ్యాయని వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మహిళల రక్షణ కోసం నూతనంగా ప్రవేశపెట్టిన దిశ యాప్ పట్ల మహిళల్లో అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్ చేయించాలని సూచించారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, పీడీఎస్ బియ్యంను నూకలుగా తయారు చేస్తున్నారని, అటువంటివారిపై నిఘా ఉంచాలన్నారు. గుట్కా, జూదాలు వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. మహిళల అదృశ్యం కేసుల్లో సమగ్ర విచారణ జరిప అదృశ్యమైన వారి ఆచూకీని వేగవంతం చేయాలని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్‌లో వివిధ రకాల కేసుల్లో పట్టుబడిన వాహనాలను పరిశీలించి వాటిని త్వరగా సంబంధిత అధికారుల అనుమతి తీసుకుని డిస్పోజల్ చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో శాంతిభ్రదతల విషయంలో రాజీ లేకుండా పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డీయస్పీ డి.మహేశ్వర్‌రెడ్డి, పాణ్యం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి.వెంకటేశ్వరరావు, గడివేముల ఎస్ఐ బీటీ వెంకటసుబ్బయ్య, ఎస్పీ సీసీ ఫయాజ్‌బాషా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పేదోడికి ప్రత్యేకమైన.. చట్టముందా..!

- ఒక ఇంటిపట్టా రావడానికి 15ఏళ్లు పడుతుందా...
- ప్రభుత్వానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఆర్‌కె సూటిప్రశ్న
- ముఖ్యమంత్రినే ఎన్నికల్లో డోన్‌లో ఢీకొన్న పార్టీ మాది
- రుద్రాక్షగుట్ట ఊసురే 'కోట్ల-కెయి'లకు ఈ పరిస్థితి
- సిఎం జగన్ సరే బుగ్గన లేకుంటే ప్రభుత్వమే నడవదు
- మంత్రివర్గంలోనే బుగ్గన మేటి అంటూ కితాబు
- పెద్దపనులు చేస్తున్న బుగ్గనకు పేదొళ్ళ జోలికెందుకు
- బుగ్గనపై నమ్మకముంచాం.. లేదంటే కోట్ల-కెయిల గతే
- పట్టాలివ్వండి.. లేదంటే అది మీకర్మ అంటూ విమర్శ..

డోన్, నవంబరు 22, ప్రభాతవార్త : పేదవాడికి ప్రత్యేకమైన చట్టాన్ని ఈ ప్రభుత్వం ఏమైనా తయారు చేసిందాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ప్రశ్నించారు. డోన్‌లోని ఇల్లులేని నిరుపేదలు రుద్రాక్షగుట్టలో ఇంటిపట్టాలు కావాలని 2007నుంచి పోరాటం చేస్తున్నా నేటికికూడా ఫలితం లేదని దీన్ని బట్టి పేదవాడు ఇంటి పట్టా పొందాలంటే 15ఏళ్లు పడుతుందాయని ఆయన ఆరోపించారు. పేదవాడి జోలికివస్తే డోన్ నియోజకవర్గంలో వర్గరాజకీయాలతో పాతుకుపోయిన 'కోట్ల-కెయి'లకు పట్టినగతే పడుతుందన్నారు. ఒకరు రాజకీయాలనుంచి నిష్క్రమించగా మరొకరు డోన్‌ను వదిలి వేరొక నియోజకవర్గాన్ని వెతుకున్నారని ఇదంతాకూడా రుద్రాక్షగుట్టలోని పేదవాడికి పట్టా ఇస్తామని మోసం చేయడంతోనే వారికి ఆ గతిపట్టిందన్నారు. రెవిన్యూశాఖమంత్రి కెయి క్రిష్ణమూర్తి కాకముందు మాట ఇచ్చి తప్పారని, అదేవిదంగా పట్టాలు ఇస్తామని చెప్పి ఇవ్వనందుకే సుజాతమ్మ ఓడిపోయిందని ఇదంతాకూడా రుద్రాక్షగుట్ట బాదితుల శాపనార్థాలేనని అన్నారు. మంత్రి బుగ్గనపై తమకు అపారమైన నమ్మకముందని ముఖ్యమంత్రిగా జగన్ ఒక్కరోజు లేకున్నా ప్రభుత్వం నడుస్తుందని బుగ్గన లేకుంటే ఒక్కరోజుకూడా ప్రభుత్వం నడవదని అన్నారు. ఈయన అప్పులు తెస్తేనే ప్రభుత్వం ముందుకు పోతుందంటూ వ్యంగ్యాస్త్రాలను సందించారు. డోన్ నియోజకవర్గంలో మంత్రి బుగ్గన ముఠాకక్షలు, ఫ్యాక్షన్ రాజకీయాలను ప్రోత్సహించకపోవడంపట్ల రామకృష్ణ కితాబునిచ్చారు. ఎక్కడా అభివృద్ధి జరగకపోయినా ఆర్థికశాఖమంత్రిగా ఉన్న బుగ్గన డోన్‌లో మాత్రం నిదులను తీసుకవచ్చి పెద్దపెద్ద పనులను చేపడుతున్నారన్నారు. అంత పెద్దపనులు, మంచి పనులు చేస్తున్న బుగ్గన ఎందుకు పేదవాళ్ళ జోలికి వచ్చారని ఆయన ప్రశ్నించారు. ఎవరో చెప్పిన తప్పుడు సమచారం వల్లనే ఇలా జరుగుతుందని తాము భావిస్తున్నామని రుద్రాక్షగుట్ట పేదలకు ఇంటిపట్టాలను ఇచ్చేందుకు బుగ్గన చొరవ చూపుతారన్న నమ్మకం తమకుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేసారు. రుద్రాక్షగట్టలో నిరుపేదలకు పట్టాలివ్వాలని డిమాండ్‌చేస్తూ డోన్ సిపిఐ శాఖ ఆద్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ బహిరంగసభ జరిగింది. పట్టణంలోని కొత్తబస్టాండ్‌నుంచి బ్యాంకులు, ఓల్డ్ బస్టాండ్, రైల్వే గేట్లు, సిపిఐ ఆఫీస్, జూనియర్ కాలేజీమీదుగా రుద్రాక్షగుట్ట వరకు పెద్దపెట్టున పార్టీ కార్యకర్తలు నినాదాలు చేస్తూ ఎర్రజెండాలతో భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం రుద్రాక్షగుట్టను సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడుతో కలసి రామకృష్ణ పరిశీలించారు. రాత్రి పొద్దుపోవడంతో చీకట్లోనే లబ్దిదారులు వేసుకున్న బేస్‌మట్టాలను, పరిసరాలను పరిశీలించారు. రోడ్డుపై బైఠాయించగా బహిరంగసభను టాప్‌లేని వాహనంపైనుంచి మాట్లాడారు. సిపిఐ డోన్ మండల కార్యదర్శి పులిశేఖర్ అద్యక్షతన జరిగిన సభలో రామక్రిష్ణతోపాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రామాంజనేయులు, రామచంద్రయ్య, రాష్ట్ర కార్యవర్గసభ్యులు నక్కి లెనిన్‌బాబు, స్థానిక నాయకులు కె రాదాక్రిష్ణ, కౌన్సిలర్ పి సుంకయ్య, నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడులు ప్రసంగించారు.

మీది కాదా..రౌడీయిజం..గూండాయిజం..!

: జనసేన ఇంచార్జ్ మల్లప్ప

ఆదోని,నవంబరు 22,ప్రభాతవార్త నర్సాపురంలో జరిగిన మత్స్యకార సంక్షేమ సభలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి జనసేన పార్టీనుద్దేశించి రౌడీసేన అని అన్న మాటను ఆదోని జనసేన పార్టీ తరుపున జగన్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన ఇంచార్జ్ మల్లప్ప మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ అయ్యా జగన్‌రెడ్డి మీరు ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు ఒక ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి వ్యక్తి చంద్రబాబును కాల్చి చంపినా.. ఉరితీసినా..తప్పులేదని ఒక సభలో మీ పార్టీ శ్రేణులకు ఉపదేశించిన మీది రౌడీయిజం కాదా..మా జనసేన అధినాయకుడిని బూతులు తిట్టిన శాసనసభ్యుడు ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి,ఇంకా మంత్రి పదవిలో ఉండి సభ్యత,సంస్కారం లేకుండ భూతులతో విరుచుకుపడుతున్న మీ కొడాలి నాని,సినీ నిర్మాత,రచయిత పోసాని కృష్ణమురళి ప్రెస్‌మీట్లు పెట్టి మరీ మా అధినాయకుడిని వారి తల్లిని నోటికొచ్చిన దుర్భాషలాడితే మెచ్చుకుని ఆయనకు ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని కట్టబెట్టారన్నారు. ఒక సామాన్య జనసైనికుడు గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధిపై మీ ఎమ్మెల్యే రాంబాబుని ప్రశ్నిస్తే అమ్మనా బూతులు తిట్టి ఆ సామాన్యుడిని హింసించి ఆత్మహత్య చేసుకునేవిధంగా ప్రవర్తించిన రాంబాబులాంటి ఎందరో మీ పార్టీలో రౌడీలను,గూండాలను ఉంచుకుని ప్రోత్సహిస్తున్న మీది రౌడీయిజం,గూండాయిజం పార్టీ అన్నారు. మీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని,వైఫల్యాలను ప్రశ్నించిన,ఎత్తిచూపిన మా జనసైనికుల మీద అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. మీ వైసిపి నాయకులు ప్రతిచోట సామాన్యుల, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారన్నారు. సామాన్యుడికి రక్షణ కల్పించకుండ మీ శ్రేణులను ప్రోత్సహిస్తున్న మీది రౌడీయిజమన్నారు. కరోనా సమయంలో మీ నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపిన ఒక దళిత వైద్యుడిపై దౌర్జన్యాలకు పాల్పడి మానసికంగా వేధించి చనిపోవడానికి కారణం మీ ప్రభుత్వం కాదా అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే వైసిపి నాయకులు, కార్యకర్తలు కొందరు రాష్ట్రంలో చేస్తున్న రౌడీయిజంకు హద్దు అదుపు లేకుండ పోయిందన్నారు. రౌడీలకు,గూండాలకు పదవులు కట్టబెట్టి ప్రభుత్వాన్ని నడిపిస్తుందని మీరేనని అన్నారు. మా జనసేన అధినేత,జనసైనికులు కరోనా కాలంలో ప్రజలకు సేవలందించి ఆక్సిజన్ సిలిండర్‌లను అందించి ప్రజల ప్రాణాలను నిలబెట్టినందుకు రౌడీసేననా..చనిపోయిన కౌలురైతు కుటుంబాలకు అండగా నిలిబడి ప్రతి కుటుంబానికి రూ.1లక్ష ఆర్థిక సహాయం సొంతడబ్బును 3వేల మంది రైతులకు రూ.30కోట్ల సాయం మా నాయకుడు అందిస్తుందుకు రౌడీయిజమా..? రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి బాగోలేదని మీ ప్రభుత్వం పట్టించుకోలేదని సొంతడబ్బులతో కొన్నిచోట్ల మట్టితో గుంతలను పూడ్చినందుకు రౌడీసేననా..?జనసేన పార్టీ ఏ విధంగా రౌడీసేననో మీ ప్రభుత్వం ప్రజలకు వివరించాలి జగన్‌రెడ్డి..?వైసిపిలో ఎంతోమందిపై క్రిమినల్ కేసులు,అవినీతి ఆరోపణలు ఉన్నాయో ప్రజలందరికి తెలుసునని ఇప్పటికైనా మీ సానుభూతి ముఖ కవళికలతో ముసి ముసి నవ్వులతో ప్రజలను నమ్మించడం మానేసి అధికారం కోసం ప్రజలను నమ్మించి ఓట్లు దండుకుని పరదాల చాటున ప్రయానించే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని కాకుండ ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను పూర్తి చేసి అప్పుడు ఇంకోకరి గురించి మాట్లాడవలసిందిగా తెలియజేస్తున్నామన్నారు.

అన్నదాత గుండెల్లో.. వాయు'గండం'..

- తుఫాన్ కారణంగా నేడు, రేపు వర్షాలు కురిసే అవకాశం..
- వాతావరణంలో చోటు చేసుకున్న విభిన్న పరిస్థితులు..
- నూర్పిళ్లుల్లో వరి పంట..
- రోజురోజుకు పడిపోతున్న ఉష్ణోగ్రతలు..

- వాతావరణం మారడంతో వరి రైతుల్లో ఆందోళన..

"బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం రైతుల గుండెల్లో ఖటందోళనకు గురి చేస్తోంది.. రైతులు వరికోతలకు సిద్ధమవుతున్న తరుణంలో వాయిగుండం ఏర్పడడంతో కొంప ముంచుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. తీరాల వైపు ఈ వాయుగుండం కదలే అవకాశం ఉండడంతో బుధ, గురువారాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణం శాఖ వెల్లడిస్తోంది.. దీంతో మంగళవారం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది.. చలిగాలుల తీవ్రత పెరిగింది.. వ్యవసాయ సాగులో అనేక ఒడుదుడుకులు ఎదుర్కొంటున్న రైతన్నలు ఈసారి వరి సాగు సవ్యంగా సాగిందనుకునే లోపే పంటకోత దశలో వరుణుడు వణికిస్తున్నాడు.. ఆరుగాలం కష్టించి పండించిన పంటను రక్షించుకునేందుకు ఆగమేఘాల మీద రైతులుకోతలకు సన్నద్ధమయ్యారు.. కళ్లాల్లో ధాన్యం, మరోపక్క ముమ్మరంగా సాగుతున్న వరికోతలు.. చేసేది లేక రైతులకు యంత్రాలే దిక్కయ్యాయి.. చేతికొచ్చిన పంటను కాపాడుకోవడానికి రైతులు నానా కష్టాలు పడుతున్నారు"

2లో

కోసిగి, నవంబరు22, ప్రభాతవార్త : తాజాగా నైరుతి బంగాళఖాతంలో కొనసాగుతోన్న తీవ్ర అల్పపీడనం వాయిగుండంగా మారింది. దీంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.. రానున్న రెండు రోజుల్లో మోస్తారు వర్షంతో పాటు, భారీ వర్షాలు పడే అవకాశం ఉండటంతో పాటు, బలమైన గాలులు వీచే అవకాశం కూడా ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరిస్తోంది..

ఆందోళన చెందుతున్న రైతులు: వాయుగుండం ప్రభావంతో ఆకాశం మేఘావృత్తమై ఉండటం, అక్కడ క్కడా చినుకులు పడుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.. జిల్లాలో కొన్నిచోట్ల వరికోతలు మొదలు కాగా, మరి కొన్ని ప్రాంతాల్లో కోతలకు సిద్ధమవుతున్నారు.. దీంతో వరిపంటను సురక్షిత ప్రాంతాలకు చేరవేసేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు.. వచ్చే నెల నుంచి ప్రభుత్వం జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు శ్రీకారం చుట్టనుంది.. ఈ లోపల వరి కోతలు ముమ్మరంగా జరగనున్నాయి.. రైతులు హడావుడిగా యంత్రాలతో వరి కోతలకు స్దిమవుతున్నారు.. ఇంతలో బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రైతుల పాలిట శాపంగా పరిణమించింది.. చేతికి వచ్చిన పంట దక్కకుండా పోతుందేమోనన్న భయం రైతుల్లో కనిపిస్తుంది..తేమ శాతం నిబంధనతో ఆర్బీకేలల్లో కొనుగోలు చేయడం లేదని చెబుతున్నారు..

నిర్దేశించిన గడువులోగా నాడు-నేడు పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు

ఓర్వకల్, నవంబర్22, ప్రభాతవార్త : నాడు-నేడులో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్మిస్తున్న పనులను నిర్దేశించిన గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఓర్వకల్ మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రాంగణంలో మనబడి నాడు-నేడులో భాగంగా నిర్మిస్తున్న పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనబడి నాడు-నేడులో భాగంగా నిర్మిస్తున్న టాయిలెట్స్ మరియు కళాశాలకు సంబంధించిన కాంపౌండ్ వాల్ పనులను నాణ్యతగా నిర్మించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే కళాశాలకు సంబంధించి పెయింటింగ్, ఇంగ్లిష్ ల్యాబ్, గ్రీన్ చాక్ బోర్డ్స్ తదితర వాటికి ఇండెంట్స్ పంపామని, అవి రాగానే పనులు మొదలు పెడతామని జిల్లా కలెక్టర్‌కు ఎస్ఎస్ఏ పీఓ వేణుగోపాల్‌వివరించారు. అనంతరం కళాశాలలో నిర్మిస్తున్న టాయిలెట్స్‌కు సంబంధించి ఎక్స్ హస్ట్ ఫ్యాన్స్ ఏర్పాటు చేయించాలని ఏఈకి సూచించారు. అలాగే కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం వల్ల విద్యార్థులు ఆహ్లాదకరంగా ఉండడమేగాక విద్యార్థుల్లో మనోవికాసానికి ఎంతో దోహద పడుతుందన్నారు. ఇంకా కళాశాల ముందున్న ఖాళీ స్థలంలో ఫౌంటైన్ కానీ జాతీయ జెండా ఎగరవేసేలా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రాంగణంలో 96 లక్షలతో నిర్మిస్తున్న జూనియర్ కళాశాల పనులను పరిశీలించి అందులో నిర్మిస్తున్న 8 అదనపు తరగతులను నాణ్యతతో నిర్మించడంతో పాటు మిగులు నిధులతో ఈ క్లాస్ రూమ్స్‌కు సంబంధించిన సామగ్రిని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎస్ఏ పీఓకు సూచించారు. ఈకార్యక్రమంలో ఓర్వకల్ తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, ఎంపీడీఓ శివనాగప్రసాద్, సమగ్ర శిక్ష పీఓ వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ గురవయ్య, సమగ్ర శిక్ష ఏఈ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు..!

- కార్యకర్తలకు వెన్నంటే ఉంటాం
- మంత్రి గుమ్మనూరు జయరాం

ఆలూరు,నవంబరు 22,ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు జన్మదినం వేడుకలు కార్యకర్తలు,నాయకుల మద్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి జయరాం కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోని 6మండలాల్లో తమకు వెన్నంటే ఉండే కార్యకర్తలు,నాయకులకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. రాష్ట్రంలోనే గుమ్మనూరు బ్రదర్స్‌కు ప్రత్యేక గుర్తింపునిచ్చిన వారికి తాము ఎల్లవేళల అందుబాటులో ఉండి వారికి వెన్నంటే ఉంటామన్నారు. తెదేపా అధినేత,మాజీ సిఎం చంద్రబాబు నాయుడు తాము చేసే అభివృద్ధిని జీర్ణించుకోలేక తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్ మూడేళ్లపాలనలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడ నెరవేర్చి రాష్ట్ర ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా తమ సత్తా ఏమిటో చాటి చెబుతామని పేర్కొన్నారు.జడ్‌పిటిసి ఏరూరు శేఖర్, వైకాపా ఆలూరు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి,ఆలూరు,హాలహర్వి, హోళగుంద, దేవనకొండ, చిప్పగిరి,ఆస్పరి మండలాల కన్వినర్లు వీరేష్, భీమప్పచౌదరి,షఫీ వుల్లా,కిట్టు,గుమ్మనూరు నారాయణ, ఆలూరు ఎంపిపి కురువ శ్రీరాములు, చిప్పగిరి ఎంపిపి భర్త మారయ్య,సొసైటీ చైర్మన్ మేలిగిరి మల్లికార్జున, నాయకులు వీరవిక్రాంత్‌రెడ్డి, లుముంబా, ఎల్లార్తి మల్లికార్జున,వీరాంజి,మంజు, గోవిందు, హనుమయ్య,ఎల్లార్తి వైకాపా యువ నాయకులు దర్గప్ప, ఎస్‌కె గిరి,హెబ్బటం మాజీ జడ్‌పిటిసి అయ్యాళ్లప్ప, నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా పనిచేయాలి

- తహశీల్దార్ కార్యాలయాన్ని అకస్మిక తనిఖీచేసిన కలెక్టరు

నంద్యాల, నవంబరు 22, ప్రభాతవార్తః అధికారులు ప్రజల మన్ననలు పొందుతూ సమస్యల పరిష్కారంలో ముందుండాలని జిల్లా కలెక్టరు మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. మంగళవారం గోస్పాడుమండల తహశీల్దారు కార్యాలయాన్ని అకస్మికంగా తనిఖీచేశారు. సిబ్బంది హాజరు, అడంగల్, 1బి, రెవిన్యూ రికార్డులు, స్పందన దరఖాస్తులతో పాటు వివిధ రికార్డులను పరిశీలించారు. ఎంపిడిఓ,పంచాయితీరాజ్, ఆర్‌డబ్లు ్యఎస్, ఎంఇఓ తదితర మండల అభివృద్ధి అధికారులను పిలిపించి జరుగుతున్న పనుల పురోగతిపై అరాతీశారు. ప్రాధాన్యత భవనాలు, జగనన్న లేఅవుట్ల ఇళ్ళ నిర్మాణాలు జరుగుతున్నపనులు పూర్తిచేయాలని అధికారులుపూర్తి శ్రద్ధ వహించాలని ఆయన అదేశించారు. సమావేశంలో తహశీల్దారు, ఎండిఓ తదితరులు పాల్గొన్నారు.

అందరికి మంచినీరు అందించేలా చర్యలు : ఎంఎల్ఎ

కోసిగి, నవంబరు 22, ప్రభాతవార్త మేజరు గ్రామం కోసిగి ప్రజలకు మంచినీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రాలయం నియోజకవర్గ ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి అన్నారు.. మంగళవారం కోసిగిలోని భూగేని చెరువులో రూ.12 లక్షలతో నిర్మించిన సంపును ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ బెట్టన్నగౌడ్, ఎంపీపీలతో కలసిప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిదుల నుంచి రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన సంపుతో గ్రామంలో మంచినీటి కొరత తీరుతుందని ఎంఎల్ఎ పేర్కొన్నారు..మంచినీటి కొరతను శాశ్వతంగా తీర్చేందుకు పులికనుమ ప్రాజెక్టు నుండి కోసిగి భూగేని చెరువుకు నీటి పంపింగ్ చేయించి గ్రామంలోని అన్ని కాలనీలకు నీటి సరఫరా చేయడం జరగుతుందన్నారు..అధ్యక్షులు మఠం మహాంతేష్ స్వామి, కో-ఆప్షన్ సభ్యులు షౌకత్ అలీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరు మల్లికార్జునరెడ్డి, సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు, మాణిక్యరాజు, కాంట్రాక్టర్లు బసిరెడ్డి, నాగరాజు, సంజిపోగు రాజేష్, నాడిగేని నాగరాజు, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు..

జగనన్న కాలనీలో.. అభివృద్ధి జరిగేనా?

పత్తికొండ,నవంబర్22,ప్రభాతవార్త: పత్తికొండ పట్టణంలో జగనన్న కాలనీలో అభివృద్ధి జరిగేనా అని ఇంటి పట్టాదారులు,లబ్దిదారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.పత్తికొండ పట్టణ ప్రజలకు 616సర్వే నంబర్‌లో జగనన్న కాలనీలో రోడ్లు, నీటి సదుపాయం, విద్యుత్ వంటి మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంతో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని లబ్దిదారులు ఆరోపిస్తున్నారు.ఆ కాలనీకి చెందిన లబ్దిదారులు ఆకాలనీలో రోడ్లు,నీటి సమస్య, విద్యుత్ సమస్యలను పట్టించుకునే నాధుడు కరువయ్యారన్నారు. లబ్దిదారులు ఆకాలనీలో ఇల్లు కట్టుకోవడానికి వెళితే ఇసుక, ఇటుకలు, సిమెంట్ తీసుకువెలుతుంటే రోడ్లు సరిగాలేక,నీటి వసతిలేక,విద్యుత్‌లేక లబ్దిదారులు జగనన్న ఇచ్చిన ప్లాట్లలో తమ ఇల్లును నిర్మాణం చేపట్టడానికి లబ్దిదారులు ముందకు వెలుతున్న అధికారులు మాత్రం సౌకర్యాలు కల్పించడంలో పట్టించుకోవడం లేదన్నారు. ఆ అధికారులు వారి మ్యాపింగ్‌లో మాత్రం నీటి సమస్యలేదని రోడ్లు సౌకర్యం ఉందని విద్యుత్ సౌకర్యం ఉందని పై అధికారులకు చెబుతున్నారు తప్పా ఆ కాలనీని సందర్శించే నాధుడు కరువయ్యారన్నారు.లబ్దిదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.పలుమార్లు సంబంధిత అధికారులకు జగనన్న కాలనీలో సమస్యలను పరిష్కరించాలని విన్నవించినా స్థానిక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నర న్నారు. జగన్ మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్మాత్మకంగా జగనన్న కాలనీలు ఏర్పాటు చేయాలని,నిర్మాణాలు చేపట్టాలని పేద ప్రజలకు,బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇల్లు కట్టించుకునేందుకు ఇంటి స్థలాలు కేటాయిస్తే వాటిలో సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని లబ్దిదారులు ఆరోపిస్తున్నారు.లబ్దిదారులు ఎవరైనా ప్రశ్నిస్తే మీ పట్టాలు రద్దు చేస్తామని హెచ్చరిస్తున్నారని లబ్దిదారులు ఆరోపిస్తున్నారు.మీకు వచ్చే బిల్లులు పెండింగ్ పెడతామని భయాందోళనకు గురిచేస్తున్నారు.దీనికి సంబంధించిన అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని లబ్దిదారులు కోరుతున్నారు.ఇలాంటి అధికారులు ఉండడం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు.కొంత మంది రెవెన్యూ అధికారులు ఒకరి పేరు మీద ఉండే పట్టాను మరొకరి పేరు మీదకు మారుస్తున్నారన్నారు.రెవెన్యూ అధికారులు తమ బంధువులకు,స్నేహితులకు పట్టాలు మార్పులు చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నరన్నారు.గతంలో వీఆర్వోలు బినామీ పట్టాలు తీసుకుని ఒక్కొక్క వీఆర్వో సంబంధిత వీఆర్వోలు రెండు మూడు ప్లాట్లను కూడా తీసుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.నిజమైన లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లో జగనన్న కాలనీలో పట్టా పొజిషన్ సర్టిఫికెట్ ఇస్తామని జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇవ్వడంతో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు అందజేయాల్సి ఉంటుందన్నారు. రెవెన్యూ అధికారులు దానిని ఆసరాగా తీసుకుని వారి బంధువులకు,బంధుమిత్రులకు ఇస్తున్నారన్నారు.ఇలాంటి వాటిపై పూర్తిగా విచారణచేసి నిజమైన లబ్దిదారులకు అందజేయాలని వారు కోరుతున్నారు.బినామీ పట్టాలు పొందిన అధికారులు ఉంటే వారి పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కాలనీ ప్రజలు,పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ధర్మకర్తల మండలి విస్తృత సమావేశం..

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్22,ప్రభాతవార్త : శ్రీశైలం దేవస్థానంలో ధర్మకర్తల మండలి ఎనిమిదోవ విస్తృత సమావేశంను మంగళవారం నాడు నిర్వహించడం జరిగింది.కాగా దేవస్థానం పరిపాలన భవన సముదాయంలో అజెండాలోని ఆయా అంశాలపైన విస్తృతంగా కోనసాగింది. ఈక్రమంలోనే ఉధయం 11 గంటల సమయానికి పాలక మండలి సమావేశం ప్రారంభమవ్వడంతో తిరిగి మధ్యాహ్నం వరకు వాడివేడిగా అంశాలపైన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ నేపథ్యాంలోనే ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి,శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్.లవన్న ఇరువురు సమక్షంలో సభ్యులతో సమావేశం కొనసాగింది.ఈ నేపథ్యాంలోనే ధర్మకర్తల మండలి సమావేశ అంజెండాలో 38అంశాలతో ప్రారంభం కాగా వాటిలో విస్తృత సమావేశంలో 37 అంశాలను మండలి అమొదం తెలపడం జరిగిందని చైర్మన్ తెలిపారు. ఈక్రమంలోనే 1 అంశంను వాయిదా వేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ తెల్ల రేషన్‌కార్డు కలిగిన నిరుపేదలకు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నెలకు ఒకసారి ఒక పూజ ఉచితంగా చేసుకునే అవకాశం కల్పించడం జరుగుతుందని దిని ద్వారా 250 జంటలకు అవకాశం లబిస్తుందని అన్నారు.నిరుపేదలైన భక్తులు అన్‌లైన్ ద్వారా టికేట్లును పోందే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు.అదే విధంగా పడమట గల ద్వజస్థంభంకు గల రాగిరేకులకు బంగారు పోతపోసేందుకు తీర్మానం చేయడం జరిగిందని దాని ఖర్చు రూ.2 కోట్ల 50 లక్షల వ్యయం అవుతుందని అ పనిని నిర్వహించేందుకు సమావేశంలో ధర్మకర్తల మండలి అమొదం తెలిపిందని చెప్పారు.అమ్మవారి ఆలయంకు, పుష్కరిణికి శాశ్వతంగా లైటింగ్‌ను ఏర్పాటుకు కూడా అమొదం తెలిపినట్లు పేర్కన్నారు.పడితరం పర్యవేక్షణకు ప్రత్యేకమైన కమిటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇబ్బందులపైన చర్చించడం జరిగిందని వ్యాక్యనించారు. ముఖ్యమంత్రి ఆలయాలపైన విజిలేన్స్ కమిటి కూడా త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.క్షేత్రంలో అవసరమైన వాటిని కొనుగోలు చేసేందుకు అన్‌లైన్ పద్ధతి ద్వారానే టెండర్లు జరిగే విధంగా చేయడం జరుగుతుందని వ్యాక్యనించారు. ప్రతి సమస్యను పారధర్శకతను పాటిస్తూ సమస్యను పరిస్కారం అయ్యే విధంగా చేయడం జరుగుతుందని చెప్పారు.అదే విధంగా దేవస్థానం అబివృద్ధి దశగా ముందుకు పోయేందుకు కృషి సలఫడం జరుగుతుందన్నారు. శ్రీశైలక్షేత్రంకు వచ్చే భక్తులకు సౌకర్యాలకు లోటులెకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. క్షేత్ర పవిత్రను కాపాడే విధంగా,భక్తుల సౌకర్యాలకు అనువుగా ధర్మకర్తల మండలి,అదికారులు అందరు సంయుక్తంగా కలసి పనిచేయడం జరుగుతుందని చెప్పారు.

అన్నదాత గుండెల్లో వాయు'గండం'..

(మొదటి పేజీ తరువాయి)

వణికిస్తున్న చలిగాలులు: జిల్లాలో చలిగాలుల తీవ్రత పెరిగింది.. మంగళవారం ఉదయం నుంచి వాతావరణంలో పెరుమార్పులు సంభవించాయి.. ఈ కారణంగా చలి తీవ్రత విపరీతంగా పెరిగింది.. ఆదివారం నుంచే మబ్బులతో కూడిన వాతావరణం కనిపించింది.. సాధారణంగా నవంబరు నెలలో చలి తీవ్రత పెరుగుతుంది..అయితే అల్పపీడనం ద్రోణి కారణంగా చలిగాలులు పెరగడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు.రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతుండడంతో వాకింగ్‌కు వెళ్లేవారు తెల్లవారుజామున స్నానమాచరించే అయ్యప్ప స్వాములు కూడా చలి తీవ్రతను తట్లుకోలేక ఇబ్బందులు పడుతున్నారు..

వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు కరువు: కోతలు ప్రారంభమైనా ఎక్కడ కూడా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల జాడ లేదు..ఈ ఏడాది నుంచి రైతు భరోసా కేంద్రాల ద్వారానే కొనుగోలు చేయాలనే నిబంధనలతో బియ్యం మిల్లర్లు నేరుగా ధాన్యం కొనేందుకు ముందుకు రావడం లేదు..ధాన్యం కొనుగోలుకు మార్గదర్శకాలతో జీవో నెం. 10 విడుదల చేసారు. అనేక ఆంక్షలతో రైతు భరోసా రేంద్రాల్లో ధాన్యం కొనుగోలు రైతులకు ఇబ్బందికరంగా మారిందని చెప్పవచ్చు..బయట మార్కెట్ కంటే దర తక్కువ రావడంతో పాటు సకాలంలో సొమ్మును చెల్లించకపోవడంతో అనేక చోట్ల రైతులు ఇప్పటికే ఆందోళన చేపట్టారు..

అరకొరగా ఈకేవైసీ: ఈ క్రాప్ నమోదై, ఈకేవైసీ పూర్తయిన రైతుల నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేసి వారి ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తామని అధికారులు చెబుతున్నారు..ఇప్పటి వరకు జిల్లాలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లోని పరిధిల్లో కేవలం 77 శాతం మాత్రమే ఈకేవైసీ పూర్తయినట్లు అంచనా..

పరామర్శించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

బనగానపల్లెరూరల్,నవంబర్22,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు మరియు టీడీడీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స తీసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.మంగళవారం బనగానపల్లె టీడీపీ నాయకులు శీనయ్య నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వారు మాట్లాడుతూ టంగుటూరి శీనయ్య నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని బనగానపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ కమిటీ అధ్యక్షులు రాయలసీమ సలాం పేర్కొన్నారు.ఎస్టీసెల్ నంద్యాల పార్లమెంట్ ప్రెసిడెంట్ కృష్ణనాయక్,హర్వద్,అత్తార్ ఆరిఫ్,అబీబ్,ఖాజా,అన్సర్,చాంద్,షాషా,మాబాషా,సాల్మన్,అక్బర్ ,ఖైరత్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

బనగానపల్లెరూరల్,నవంబర్22,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స తీసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సోదరుడు,బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి శీనయ్య నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుకున్నారు.అనంతరం బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుని ధైర్యంగా ఉండాలని శీనయ్య త్వరగా కోలుకోవాలని బీసీ రాజారెడ్డి ఆకాంక్షించారు.బీసీ రాజారెడ్డి వెంట రిటైర్డ్ టీచర్ పక్కీర్‌రెడ్డి,టిప్‌టాప్ కలాం తదితరులు ఉన్నారు.

బేతంచెర్ల నగర పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

బేతంచెర్ల,నవంబర్22,ప్రభాతవార్త: రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో బేతంచెర్ల నగర పంచాయతీని ఆదర్శ నగర పంచాయతీగా తీర్చిదిద్దుతామని నగర పంచాయతీ చైర్మన్ సి.హెచ్.చలంరెడ్డి మంగళవారం అన్నారు.నగర పంచాయతీ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసి సంవత్సరం పూర్తి కావడంతో కార్యాలయం నందు సిబ్బందితో కలిసి సంబరాలు జరుపుకున్నారు.పట్టణంలోని పలు కాలనీల్లో అంతర్గత రోడ్లు,మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.అలాగే ప్రజలు సేదతీరేందుకు పార్కుల నిర్మాణం చేయడం జరిగిందన్నారు.అన్ని రకాలుగా ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు మంత్రి సహకారం అందిస్తున్నారని ఆయన అన్నారు.గోరుకల్లు రిజర్వాయర్ ద్వారా వాటర్‌గ్రిడ్ కింద ఇంటింటికి కుళాయి అందించబోతున్నామని ఆయన తెలిపారు.ఇలానే పదవి కాలం ఉన్నాళ్లు నగర పంచాయతీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ రమేష్‌బాబు,నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సొసైటీ గోడౌన్ నిర్మాణానికి స్థల పరిశీలన

సిబెళగల్,నవంబర్22,ప్రభాతవార్త: సిబెళగల్ మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో వ్యవసాయ పరపతి సంఘం గోడౌన్ నిర్మాణానికి మంగళవారం మండల తహసీల్దార్ శివశంకర్ నాయక్ స్థలపరిశీలన చేశారు.కొండాపురం గ్రామంలో సరే ్వ నంబర్ 222 ప్రభుత్వ భూమి కావడంతో గోడౌన్ నిర్మించడానికి స్థలాన్ని కేటాయించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ శివశంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటుచేస్తున్న గోడౌన్‌లను రైతులు సద్వినియోగం చేసుకునే విధంగా చూసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్య క్రమంలో మండల సర్వేయర్,వీఆర్వోలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా జరిగిన పోటీల్లో రంగాపురం, బనగానపల్లె జట్ల విజయం

బేతంచెర్ల,నవంబర్22,ప్రభాతవార్త: మండల పరిధిలోని శంకరాపురం గ్రామంలో కొలువైన శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కార్తీకమాస తిరుణాల మహోత్సవం సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ఆర్‌ఎస్ రంగాపురం,బ్యాట్మంటన్‌లో బనగానపల్లె జట్లు విజేతలుగా నిలిచినట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 21న ప్రారంభమైన కబడ్డీ పోటీల్లో 12 జట్లు పాల్గొనగా ఆర్‌ఎస్ రంగాపురం జట్టు మొదటిస్థానంలో,బేతంచెర్ల హెచ్‌ఎంటీ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. వీరికి మొదటి బహుమతిగా రూ.3వేలు,రెండవ బహుమతిగా రూ.2వేలు నగదును అందించారు. బ్యాట్మంటన్ పోటీల్లో 8జట్లు పాల్గొనగా మొదటి స్థానంలో బనగానపల్లె జట్టు,రెండవ స్థానంలో శంకరాపురం జట్టు నిలిచాయి.మొదటి బహుమతిగా దాత యలూరు రమణారెడ్డి రూ.5వేలు,రెండవ బహుమతిగా రొక్కం సునీల్ కుమార్‌రెడ్డి రూ.3వేలు నగదును అందజేశారు. తిరుపంరెడ్డి, బ్రహ్మం, అనిల్,మహేష్ యాదవ్,రామేశ్వరప్ప,శివప్రసాద్,సుమన్,రాజేష్, నాగరాజు,హుస్సేన్ పాల్గొన్నారు.

నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి ; ఎంపీడీఓ

గడివేముల, నవంబర్22, ప్రభాతవార్త ; నిర్మాణంలో ఉన్న ఆర్‌బీకే సెంటర్, హెల్త్ సెంటర్ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ విజయసింహారెడ్డి అన్నారు. మండలంలోని గని గ్రామంలో ఆర్‌బీకే హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను పర్యవేక్షించి వాటి నిర్మాణాలను నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. గ్రామ సచివాలయం సందర్శించి పలు రికార్డులు తనిఖీ చేసి ఎస్‌టీజీ సర్వేపై సచివాలయ సిబ్బందితో త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలను పరిశీలించిన ఎంఇవో

కోడుమూరు , నవంబర్ 22 ప్రభాతవార్త ; స్థానిక మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ పాఠశాలను మంగళవారం ఎంఇవో అనంతయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ప్రతి రోజు పౌష్టికాహారాన్ని అందించాలని పాఠశాల ప్రధానోపాదా ్యయురాలు ముంతాజ్ భేగంను ఆదేశించారు. అనంతరం నాడు-నేడు కింద మంజూరైన నిధులతో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ పాఠశాలకు నాడు నేడు కింద 15 లక్షల 47వేల939 రూపాయలు విడుదల కాగా వీటితో టాయిలెట్ రూప్‌లెవెల్ పనులు జరుగుతున్నాయన్నారు. అంతేగాక పాఠశాలకు కాంపౌండు వాల్ ఏర్పాటుకు కూడా నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు.

లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ పునర్‌నిర్మాణ పనులు

దేవనకొండ,నవంబరు 22,ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ పునర్‌నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. స్వామి వారి ముఖ మండపం యొక్క సన్‌సైడ్ పనులు రెండ్రోజుల నుండి ముమ్మరంగా జరుగుతున్నాయి. ఆలయ పునర్‌నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు నిర్వాహకులు ప్రత్యేక చొరవ చూపుతున్నారు.

మా డబ్బులు మాకు ఇవ్వండి-యుటిఎఫ్

ప్యాపిలి,నవంబర్22,ప్రభాతవార్త : మా డబ్బులు మాకు ఇవ్వాలని యుటిఎఫ్ సీనియర్ నాయకులు అబ్దుల్‌లతీఫ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మంగళవారం నిర్వహించిన ధర్నాలో ఆయనతో పాటు యుటిఎఫ్‌నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయులు పిఎఫ్,ఏపిజిఎల్ఐ రూపంలో దాచుకున్న వారి డబ్బులు వారికి ఇవ్వకుండా ప్రభుత్వం నరకయాతన చూపిస్తుందన్నారు.పిల్లల పెళ్లిళ్లకై,ఇంటి నిర్మాణాలకై సంవత్సరాలుగా దాచుకున్న మా డబ్బులు ఇవ్వకుండా ప్రభుత్వం అత్యంత క్రూరంగా ప్రవర్తిస్తుందన్నారు. పిఆర్‌సి, అరియర్స్, డిఏ అరియర్స్ చెల్లించలేదన్నారు.ఈనెల 30లోపు తమ సమస్యలు పరిష్కరించకపోతే విజయవాడకు భారీఎత్తున తరలివెళ్లి తమ సత్తా ఏంటో చూపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్వజ్ఞమూర్తి,జిల్లాకార్యదర్శి శాంతిప్రియ,శైలజ,మధు,ఖలీల్,ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల సంతోషాల వార్షికోత్సవం

ప్యాపిలి,నవంబర్22,ప్రభాతవార్త : ప్యాపిలి కొత్తబస్టాండ్‌లో ఈనెల 21నుంచి 27వ తేది వరకు ప్రయాణికుల సంతోషాల వార్షికోత్సవంను ఆర్‌టిసి అధికారులు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా డోన్ ఆర్‌టిసి డిఎం శశిభూషణ్ మంగళవారం కొత్తబస్టాండ్‌కు చేరుకొని ప్రయాణికులతో మాట్లాడుతూ ప్రయాణికులకు మౌలికవసతులు కల్పించాలని రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు తాము మేనేజర్లకు చెప్పామన్నారు.ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నివసతులు కల్పిస్తామన్నారు.ప్యాపిలి నుంచి పత్తికొండకు బస్ సర్వీసును ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు.ఏమైనా సమస్యలు ఉంటే 9959225795 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఆయన ప్రయాణికులను కోరారు.

కర్నూలు న్యాయ రాజధాని కోసం భారీ ర్యాలీ

నందికొట్కూరు,నవంబర్ 22,ప్రభాతవార్త: కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు చేయాలని, వికేంద్రీకరణతోనే సీమ అభివృద్ధి చెందుతుందని రాయలసీమ విద్యార్థి సంఘాల నేతలు అన్నారు. మంగళవారం కర్నూలు న్యాయ రాజధాని చేయాలని విద్యార్థులతో కలిసి నందికొట్కూరులో భారీ ర్యాలీ చేసి పటేల్ కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సంధర్భంగా జేఏసి నేతలు శ్రీరాములు, చంద్రప్ప, రాజునాయుడు, సురేష్‌యాదవ్ మాట్లాడుతు కర్నూలు, నాయలసీమ జిల్లాలో శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం అమలు చేయాలని, ఈ పోరాటాలు ఎన్నో ఏళ్ళుగా జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరు సీమ అస్థిత్వం, ఆత్మగౌరవ కోసం పోరాడాలని దీనిని ఎవరు వ్యతిరేకించిన తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు తెలిపారు. సీమలో పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలని, కర్నూలులో వెంటనే హైకోర్టును ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దిలీప్, రామరాజు, వెంకటేష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కైరిప్పులలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

ఆస్పరి,నవంబరు 22,ప్రభాతవార్త : మండల పరిధిలోని కైరిప్పుల గ్రామ పంచాయతీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అంగడి వీరేష్ డిమాండ్ చేశారు. మంగళవారం కైరిప్పుల గ్రామంలో స్థానిక ఊరివాకిలి వద్ద ప్రధాన రహదారిపై నిలిచిపోయిన డ్రైనేజీ మురుగునీటిని పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో అంగడి వీరేష్ మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ నీరు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యకు పరిష్కారం చూపాలని పలుమార్లు సర్పంచ్,పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఆంజనేయ స్వామి దేవాలయం పక్కన యాటకల్లుకు వెళ్తు రోడ్డుపై గత కొన్ని సంవత్సరాలుగా మురుగునీరు,వర్షపునీరు నిలిచిపోవడంతో బాటసారులకు,వాహనదారులకు సమస్యగా మారిందన్నారు. పారిశుద్ధ్య సమస్యల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,మౌలిక సదుపాయాలు లేక నిత్యం ఆ కాలనీ ప్రజలు విషజ్వరాలు,వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే డ్రైనేజీ కాలువలు నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వీరేష్,బికె బద్రి, జయరాజు,ధనుంజయ,భాస్కర్,నవీన్,ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి యువరాజు,గ్రామస్తులు శంకరానందస్వామి,వెంకట్,రాముడులు పాల్గొనా ్నరు.

మహాపాదయాత్రను జయప్రదం చేయండి

– ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వీరభద్రగౌడ్

ఆలూరు,నవంబరు 22,ప్రభాతవార్త : ఈ నెల 23వ తేదీన శ్రీశైలం జగద్గురు మహాపాదయాత్ర చేస్తున్న సందర్భంగా వీరశైవ కులస్తులు ఈ మహాపాదయాత్రను జయప్రదం చేయాలని ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వీరభద్రగౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం యడ్యూరు నుంచి ప్రారంభమైన మహాపాదయాత్ర ఈ నెల 23న కర్నూలుకు చేరుకుంటుందన్నారు. శ్రీశైలం పీఠాధిపతి డాక్టర్ చిన్న సిద్ధరామ పండిత ఆరాధ్య శివాచార్య మహాస్వాముల వారు చేపట్టిన పాదయాత్ర సందర్భంగా పాదయాత్రలో వీరశైవ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అనంతరం మహాపాదయాత్ర వాల్‌పోస్టర్లను వీరభద్రగౌడ్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జంగమ అర్చకుల సంఘం అధ్యక్షులు జెఎల్‌బి శాస్త్రి,సెక్రటరీ బసవరాజు,జాయింట్ సెక్రటరీ చంద్రశేఖర్, రాజశేఖర్ స్వామి,భీమలింగేశ్వర స్వామి దేవాలయ అర్చకులు మల్లికార్జున స్వామి,ఎర్రిస్వామిలు వీరభద్రగౌడ్‌ను ప్రత్యేకంగా కలిశారు.

బైజ్యూస్ ఒప్పందం రద్దు చేయాలి

– ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున

హొళగుంద,నవంబరు 22,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో కొత్తగా తీసుకొచ్చిన బై జ్యూస్ ఒప్పందం రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని హెబ్బటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ బై జ్యూస్ మరియు నూతన విద్యావిధానం వల్ల విద్యారంగం పూర్తిగా నీరుగారిపోయిందన్నారు. అసలే 2సం॥లు కరోనా కారణంగా విద్యార్థులు విద్యకు దరమై ఆన్‌లైన్ క్లాస్‌లు అంటూ అవి కూడా ఈ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు వినలేని పరిస్థితి అని అలాంటి సమయంలో ఇప్పుడు బై జ్యూస్ పేరుతో 4వ తరగతి విద్యార్థుల నుండి ఇంటర్ చదువుతున్న విద్యార్థి వరకు ట్యాబ్‌లు తీసుకోవాలి అందులోనే విద్య అభ్యసించాలంటే ఎలా అని ప్రశ్నించారు. ఉపాధ్యాయులు ప్రత్యక్షంగా విద్యార్థులకు విద్యాభోదన అందిస్తేనే చదవలేని విద్యార్థులు ఇలా ఆన్‌లైన్ ్చవిద్య అంటూ పేద విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకే ఇలాంటి ఒప్పందాలు రాష్ట్రప్రభుత్వం తీసుకుంటుందని ఇవన్నీ వదిలి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయండని అంతేకాని ఇలాంటి ఆన్‌లైన్ విద్యను కాదు మీరు విద్యను కార్పొరేట్‌కు అమ్మడానికే ఇలాంటివి తీసుకువస్తున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి మద్యాహ్న భోజనం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పాఠశాల కమిటీ సభ్యులు రాజు,వీరేష్,లక్ష్మి,అనిత,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరు భక్తిభావం అలవరచుకోవాలి

మద్దికెర,నవంబరు 22,ప్రభాతవార్త : ప్రతిఒక్కరు భక్తిభావం అలవరచుకోవాలని సర్పంచ్ బండారు సుహాసిని అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మద్దికెరలోని ఎస్‌సి కాలనీ నందు కొలువైన శ్రీ దేవమ్మకు సర్పంచ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండారు సుహాసిని మాట్లాడుతూ ప్రతిఒక్కరు దైవభక్తిని అలవరచుకోవాలన్నారు. కార్తీకమాసంలో చివరి వారం కావడంతో దేవత సన్నిధిలో మాలాధారణ ధరించిన స్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక భజన కార్యక్రమాలు ఏర్పాటు చేసి తదనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ పూజల్లో పంచాయతీ సలహాదారుడు బండారు ఆంజనేయులు,రంగన్న,సుంకమ్మ,భవాణిస్వాములు పాల్గొన్నారు.

మంత్రి జయరాం ఆశీస్సులతో మండల అభివృద్ధికి కృషి

– ఇంచార్జ్ ఎంపిడిఓ సుధాకర్‌రాజు

చిప్పగిరి,నవంబరు 22,ప్రభాతవార్త : రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆశీస్సులతో చిప్పగిరి మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఇంచార్జ్ ఎంపిడిఓ సుధాకర్‌రాజు పేర్కొన్నారు. మంగళవారం ఆలూరులో మంత్రి జయరాం సోదరుడు,దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు జన్మదిన వేడుకలకు చిప్పగిరి ఎంపిడిఓ,కార్యాలయ సిబ్బంది హాజరై శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు పట్టణంలో దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు జన్మదిన వేడుకలకు చిప్పగిరి మండల కన్వినర్ గుమ్మనూరు నారాయణతో కలిసి ఆలూరు తాలుక బూత్ కమిటీ సభ్యులు రాజన్న వేడుకలను తిలకించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ మాధవశంకర్, పంచాయతీ కార్యదర్శులు నాగభూషణం,బాలన్న,అటెండర్ రమేష్‌తో పాటు తదితరులున్నారు.

నడిరోడ్డుపై వేసిన మెటీరియల్

– ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

సూగూరు(మంత్రాలయం),నవంబర్ 22,ప్రభాతవార్త: మండల పరిధిలోని సూగూరు గ్రామంలోని నడిరోడ్డుపై ఇసుక,కంకర తదితర మెటీరియల్ వేయడంతోప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వివరాల మేరకు గ్రామంలోని పాఠశాలకు ప్రభుత్వం అదనపు గదుల నిర్మాణానికి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా నిధులను మంజూరు చేసింది.గ్రామంలోని ప్రధాన వంక సమీపంలో ఈ అదనపు గదుల నిర్మాణ పనులు జరుగుతున్నాయి.అయితే కాంట్రాక్టర్ ఈ గదులను నిర్మించడానికి తీసుకువచ్చిన ఇసుక,కంకర తదితర మెటీరియల్‌ను వంక సమీపంలోని నడిరోడ్డుపై వేశాడు.ఈ రోడ్డుపై మాధవరం,రాంపురం,రచ్చుమర్రి తదితర గ్రామాల ప్రజలు ప్రతినిత్యం ఎమ్మిగనూరు పట్టణానికి తమ పనుల నిమిత్తం ప్రయాణం చేస్తూ ఉంటారు.ముఖ్యంగా రాత్రి సమయంలో ఈ రోడ్డుపై వెళ్ళే ప్రయాణికులు ఈ రోడ్డుపై మెటీరియల్ వేయడంతో ఇబ్బందులు పడుతున్నారు.రాత్రి సమయంలో జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారంటూ ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి నడిరోడ్డుపై వేసిన మెటీరియల్‌ను తీసివేసి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

'సచివాలయాల పనితీరు మెరుగు పడాలి- ఎంపిడిఓ'

కొలిమిగుండ్ల, నవంబరు 22, ప్రభాతవార్త : గ్రామాల్లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన గ్రామ సచివాలయాల పనితీరు మెరుగు పడేలా పంచాయతీ కార్యర్శులు పని చేయాలని ఎంపిడిఓ సుబ్బరాజు పెర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సర్వే, గడప గడపకూ మన ప్రభుత్వంలో అందిన పిర్యాదులు, ఆధార్ సేవలు పెంచుట, స్పందన సమస్యలను పరిష్కరించడం, గ్రామ వాలంటీర్ల పని విధానం, తదితర అనేక అంశాలపై పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, రాఘవరెడ్డి, అమరావతి, సుబ

కోడుమూరులో గోడ పత్రికలపై హల్ చల్...

– గ్రామాలలో వైరల్..!

– గుడి కడతామని అంటున్న వారెవ్వరు.?..

కట్టనివ్వమని అంటున్నది ఎవ్వరో...!

– నిఘా యంత్రాం జాడ ఎక్కడ..!

కోడుమూరు , నవంబర్ 22 ప్రభాతవార్త : గత 20 రోజుల నుంచి నియోజకవర్గంలోని కోడుమూరు,గూడూరు, సి.బెళగల్ మండలాల్లోని ఆయా గ్రామాలలో ఇంటింటికి వెలసిన గోడ పత్రికలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ గోడ పత్రికల్లో వేసిన కార్టూన్ బొమ్మల మధ్య రాసిన రాతలపై ప్రజలకు చర్చనీయాంశంగా మారాయి. ఆ బొమ్మలల్లో కొన్ని గుడి కడతామని రాతలు రాయగా మరో కార్టూన్ బొమ్మలల్లో మీ వల్ల మత కల్లోలాలు వచ్చేలా ఉన్నాయి.. గుడి కట్టనీయమని .! గుడి కట్టొద్దు అంటూ హెచ్చరించినట్లు బొమ్మలు చూపుతున్నాయి. ఇలా గోడ పత్రికలు ఊరురా వెలయడంతో వాటిని చూసిన నియోజకవర్గ ప్రజలు సందిగ్ధంలో ఉన్నారు. ఆ గోడ పత్రికల గురించి విన్న వారు చూసిన ఎవరికీ వారు ప్రశ్నించుకోవడం తప్ప ఈ రాతలకు సరైన సమాధానం దొరక తలలు పట్టుకునే పరిస్థితులు ఏర్పాడ్డాయి. ఆ గుడి నిర్మాణాలు ఎక్కడ కడుతున్నారు .. వాటి నిర్మాణాలు ఎవరు చేయిస్తున్నారో... ఇదే విధంగా ఆ నిర్మాణాలు జరుగకూడదని ఎవ్వరు అంటూన్నారో ... అనే విషయాలపై ఆయా గ్రామాల ప్రజలకు వాటిలో సరైన సమాచారం లేక ఆ గోడ పత్రికలు సస్పెన్సుగా మిగిలియి. ఇది ఇలా ఉండగా ఈ గోడ పత్రికలు ఊరురూ వైరల్ కావడంతో వాటి గురించి ప్రతి రోజు ఎదో ఒక చోట నలుగురి చేరితే చాలు ఆ గోడ పత్రికల్లో ఉన్న రాతల గురించి చర్చించుకుంటున్నారు. గోడ పత్రికల్లో మత కల్లోలాలు జరిగే పరిస్థిలు ఉన్నాయని రాతలు రాయడంతో వీటిపై గ్రామాలలో శాంతి భద్రతలపై ఎవైన ప్రభావాన్ని చూపుతాయా అనే విషయాలపై ప్రజలల్లో భయాందోళనలు రేకితించే విధంగా ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఎమైన ఇలాంటి ప్రభావాలు చూపుతున్న వాటిపై ఇంత వరకు పోలీసు యంత్రాంగం నుంచి ఎలాంటి కదలికలు లేక పోవడం గమనార్హం. అంతే గాక ప్రతి మండలంలో పోలీసు ఉన్నాతాధికారులు నియమిస్తున్న నిఘా యంత్రాంగం తీసుకున్న చర్యలు ప్రజలకు ఇంత వరకు బహిర్గతం చేయలేడం లేదని విమర్శలు రేకితిస్తున్నాయి. ప్రజా ప్రతినిధులు గ్రామాలల్లో నిర్వహించే పర్యటనల సమయంలో తప్ప పోలీసు నిఘా యంత్రాంగం దర్శనం ఇవ్వడం ఆ తరువాత వారి జాడే కనపడడం లేదన్న విమర్శలు కూడా గుప్పుమంటున్నాయి. ఏది ఎమైన కోడుమూరు నియోజకవర్గ ప్రజలకు సస్పెన్స్‌గా మారిన గోడ పత్రికల వైరల్ పోలీసు యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకుంటారో అన్న వాటిపై ప్రజలు ఎదురుచూస్తున్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా.. ప్రభుత్వ పాఠశాల

–జిల్లాలో నాడు నేడు కింద 959 పాఠశాలలు, 20 జూనియర్ కళాశాలలు –జిల్లా కలెక్టరు

విడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరు

నంద్యాల విద్య, నవంబరు 22, ప్రభాతవార్తః జిల్లాలో నాడు నేడు రెండవ దశ పనుల్లో వేగవంతం చేయాలని సంబంధిత భవనాల నిర్మాణాల్లో ఖర్చు, జమ వివరాలు పై అధికారులకు వెంటనే తెలపాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం విడియోకాన్ఫరెన్స్ ద్వారా మనబడి నాడు నేడే పనుల ప్రగతిపై సమీక్షించారు. జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ పంచాయితీరాజ్ ఎస్ఇ రాంమోహన్, సెక్టోరియల్ అధికారి లలిత, సర్వశిక్షఅభియాన్ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలకు 959 పాఠశాలలు మనబడి నాడు నేడు కింద 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఇప్పటి వరకు చేపట్టిన పనుల వివరాలు ఉన్నతాధికారులకు తెలపాలని అదేశించారు. శ్రీశైలం, బండిఆత్మకూరు, నందికోట్కూరు, ఆత్మకూరు, శిరివెళ్ల, జూపాడు బంగ్లా తదితర మండలాల్లో మంజూరైన నిధులకు తక్కువ పనులు చేపట్టారని పెండింగ్‌లో ఉన్న పనులకు జమఖర్చు వివరాలు ఈవారంలో తెలపాలని అదేశించారు. అదనపు తరగతి గదులు, టాయిలెట్లు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు పనులు అలస్యం లేకండా నిర్దేశిత గదువులోగ పూర్తిచేసేందుకుచర్యలు తీసుకోవాలన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకుండా ఉండాలని, ఇసుక, సిమెంటు, స్టీలు, ఇతర మేటీరియల్ కొరత లేకుండా చూసుకోవాలని కలెక్టరు అదేశించారు. సమావేశంలో వివిధ మండల అధికారులు, సిఆర్పీలు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై ఆర్టీఓ అవగాహన

పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న ఆర్టీఓ

ఎమ్మిగనూరు నవంబర్ 22 ప్రభాతవార్త : ఎమ్మిగనూరు పట్టణంలో రవాణా శాఖ ఆదోని ఆర్టీఓ అధికారిణి శిశరదీప్తీ నేతృత్వంలో ఎమ్మిగనూరు చుట్టుపక్కల గల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, స్కూలు విద్యార్థులతో రోడ్డు భద్రత, ఓవర్ లోడ్ తో ప్రయాణించకుండా ఉండటంపై జడ్‌పిహెచ్ఎస్ గర్ల్స్, జెడ్‌పిహెచ్ఎస్, ఉర్దూ, ఇంగ్లీష్, మండల పరిధిలోని దైవందిన్నె జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగానే ఆదోని ఆర్టీఓ విద్యార్థులను పరిమితికి మించి ఎక్కించుకొని ప్రయాణం చేసే ఆటోలను నిలిపి ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. ఆటోల నందు విద్యార్థులను వెనుక భాగంలో కూర్చోపెట్టడం వల్ల ప్రమాదం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని తగిన జాగ్రత్తలు తీసుకొని ఆటోలో స్కూళ్లకు, వారి ఇంటికి సురక్షితంగా చేర్చాలని ఆర్టీఓ తెలిపారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ నాగేశ్వరరావు, ఇతర రవాణా సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో భాగంగానే మూడు ఓవర్ లోడ్ వేసుకొని వెళ్లే ఆటోలు, నాలుగు నాన్ పేమెంట్ ఆఫ్ టాక్స్ మొత్తము ఏడు వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.

ఆరోగ్య శ్రీ రోగుల నుండి డబ్బులు వసూలు చేస్తే చర్యలు

జిల్లాలో 13 ఆస్పత్రుల్లో డబ్బు వసూలు చేసినట్లు ఫిర్యాదులు

13 ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని

ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ కు కలెక్టర్ ఆదేశం

కర్నూలు, నవంబర్ 22, ప్రభాతవార్త : ఆరోగ్య శ్రీ రోగుల నుండి డబ్బులు వసూలు చేస్తే ఆస్పత్రులపై నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు హెచ్చరించారు.. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆరోగ్యశ్రీ అమలుపై సంబంధిత వైద్యాధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రబుత్వం ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించడం కోసం కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోందన్నారు.. కానీ ఆస్పత్రి యాజమాన్యాలు ఈ విధంగా వైద్యం కోసం ఆస్పత్రులకు వచ్చిన రోగుల నుంచి డబ్బు వసూలు చేయడం తగదని కలెక్టర్ హితవు పలికారు. ఈ విధంగా చేయడం వల్ల అంతిమంగా ప్రబుత్వానికి చెడ్డ పేరు వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.. డబ్బు వసూలు చేసిన 13 ఆస్పత్రులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ ను ఆదేశించారు. ప్రతి సోమవారం ఆరోగ్యశ్రీ అమలు పై 5 నుంచి 10 ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.. ఆరోగ్య శ్రీ అమలు ను సీరియస్ గా తీసుకుంటామని, ఆస్పత్రి యాజమాన్యాలు రోగుల నుంచి డబ్బు వసూలు చేస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు..ఇతర సమస్యలు ఏమైనా ఉంటే మా వైపు నుంచి సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇక మీదట అయినా ఆస్పత్రి యాజమాన్యాలు ప్రబుత్వం ఆశయాన్ని అర్థం చేసుకుని ఆరోగ్య శ్రీ రోగులకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ హితవు పలికారుసమా వేశం లో డిఎంహెచ్వో రామ గిడ్డయ్య, ప్రబుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ నరేంద్ర నాథ్ రెడ్డి, డిసిహెచ్ఎస్ రాంజీ నాయక్, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ రఘు, ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు పాల్గొన్నారు .

రైతులకు నష్ట పరిహారము ఇచ్చి అదుకోవాలి

నీట మునిగిన శనగ పొలంను పరిశీలిస్తున్న బిసి

వల్లంపాడు(కోవెలకుంట్ల)నవంబరు 22,ప్రభాతవార్త : అదికారుతలు నిర్లక్షముతో పంటలు నష్ట పోయిన రైతులను వెంటనే అదుకోవాలని మాజీ యం యల్ఎ బిసి జనార్ధనరెడ్డి కోరారు.కోవెలకుంట్ల మండలంలోని వల్లంపాడు గ్రామమంలో యస అర్‌బిసి 7 బ్లాక్ కాలువ అది కారుల నిర్లక్ష్యంతో కాలువ ఉప్పొంగి రైతుల పంట పొలాలకు నష్టం వాటిల్లింది.ఈ పంట పొలాలను మంగళవారము సాయంత్రము మాజీ యంయల్ఎ బిసి జనార్ధనరెడ్డి పరిశీలించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతు వల్లంపాడు, చిన్నకొపెర్ల, గ్రామాల రైతులకు తీవ్ర నష్టము జరిగిందని చెప్పారు.ఖరీఫ్‌లో సాగు చేసిన మిరప,రబీలో సాగు చేసిన మినుము, శనగ, జొన్న పంటలకు కాలువ ఉప్పొంగడముతో అపార నష్టమువాటిల్లిందని చెప్పారు. రైతులు వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేస్తే అదికారుల నిర్లక్ష్యంతో పంటలు నీట మునిగాయని చెప్పారువీరికి వెంటనే పరిహారము ఇస్తే త్ర్యామ్నాయ పంటలు సాగు చేసుకోవడానికి అవకాశము కల్పించాలని డిమాండు చేశారు. ఈయన వెంట మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి,నియోజక వర్గ వాణిజ్యవిభాగ కార్యదర్శివల్లంపాడు ఉపసర్పంచు గార్లపాటి జగదీశ్వరరెడ్డి సొదరదినె బండ్ల దస్తగిరి దునుంజయయాదవ్, యంపిటిసి కత్తిసురేష్,పెద్దకొపెర్ల నాయుడు శివశంఖరరెడ్డి,బిజినవముల రాదకృష్ణ, వుశేని, లింగాల నాయుడు,బుచ్చన్న, సుబ్బారెడ్డి కంపమల్ల చిన్నసుబ్బారెడ్డి,మద్దిలేటి రెండు గ్రామాలోని నష్టపోయిన రైతులు పాల్గొన్నారు.

పేరుకే ఆర్టీసీ బస్టాండు... అభివృద్ధిలో శూన్యం

మాట్లాడుతున్న నాయకులు

పాణ్యం, నవంబర్22, ప్రభాతవార్త ; మండలంలో పేరుకు మాత్రమే బస్టాండు ఉందని, బస్టాండు ఏర్పడి దాదాపు 30 సంవత్సరాల నుంచి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, ప్రజలు చుట్టూ పక్కల ప్రజలు నిత్యం వందల మంది ప్రయాణికులు వస్తుంటారు. గతంలో ఉన్న బస్టాండును తొలగించి నేషనల్ హైవే బస్టాండు మీదుగా వెళ్లినందున హడ్కో వారు చిన్న బస్టాండు ఏర్పాటు చేసి అందులో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ వనం వెంకటాద్రి తెలిపారు. గతంలో బస్టాండు కోసం ఆర్‌అండ్‌బి వారు ఒక ఎకరా స్థలం కేటాయించారు, ఇప్పుడు ఆ బస్టాండు చిన్నదిగా కట్టి మిగతా స్థలం బాడుగలకు కేటాయించి ప్రజలకు తాగునీరు మహిళలకు మరుగుదొడ్లు, విద్యార్థులకు బస్సు పాస్ కౌంటర్‌లు ఏర్పాటు చేయాలని వారు కోరారు. గతంలో ఎన్నోసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియజేసినా ఏ అధికారి కూడా ఈ బస్టాండు సమస్యపై స్పందించక పోవడంతో వచ్చే వారంలో జిల్లా కలెక్టర్ ఆఫీసును విద్యార్థి, జ్రా సంఘాల ఆధ్వర్యంలో ముట్టడిస్తామని వారు చెప్పారు. రాబోయే రోజుల్లో ఈ బస్టాండును పెద్దగా ఏర్పాటు చేసుకుని డిపో బస్సు అయినా నిలిచేటట్లు షాపులు తొలగించి ప్రజలకు సౌకర్యంగా ఉండేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు బత్తిని ప్రతాప్, మండల నాయకులు బాలకృష్ణనాయక్ పాల్గొన్నారు.

చిన్నారికి ఆపరేషన్ విజయవంతం

చిన్నారితో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి దంపతులు

బనగానపల్లెరూరల్,నవంబర్22,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయం నందు బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామానికి చెందిన రమేష్ కుమారుడు ఆరు నెలల వయస్సు గల యశ్వంత్‌కు 16 రోజుల కిందట నంద్యాల పట్టణంలోని ఉదయానంద ఆసుపత్రిలో హార్ట్ సర్జరీ చేశారు.ఆ ఆపరేషన్ విజయవంతం కావడంతో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆయన సతీమణి,రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి చిన్నారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.గత 20 రోజుల కిందట ఆ చిన్నారి హార్ట్ ఆపరేషన్‌కు సహాయం చేయాలని కోరడంతో వెంటనే బీసీ దంపతులు స్పందించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ దంపతులు మాట్లాడుతూ చిన్నతనంలోనే ఇలాంటి సమస్య రావడం చాలా బాధాకరమని,ఆ దేవుడి ఆశీస్సుల వల్ల ఆపరేషన్ విజయవంతం అయినందుకు మాకు చాలా సంతోషంగా ఉందని భవిష్యత్‌లో ఏ అవసరం ఉన్నా మీ కొరకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.అనంతరం చిన్నారి తండ్రి రమేష్ మాట్లాడుతూ బీసీ కుటుంబం ఆశీస్సుల వల్లే మా బాబుకు పునర్జన్మ దక్కిందని వారి మంచితనమే నేడు నా కుమారుడికి కోటి ఆశీస్సులని బీసీ కుటుంబానికి ఎల్లప్పుడు రుణపడి ఉంటానని రమేష్ దంపతులు తెలిపారు.ఈ కార్ యక్రమంలో టీడీపీ నంద్యాల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు బొబ్బల గోపాల్‌రెడ్డి,గ్రామ సర్పంచ్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రగా మార్చిన జగన్‌రెడ్డి

మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

కర్నూలు న్యూసిటి, నవంబరు 22, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చివేసి ప్రజలను సుఖంగా, ప్రశాంతంగా జీవించడానికి వీలులేకుండా చేశారని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అరోపించారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రానికి ఎంతో మేలుచేకూర్చే పోలవరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారు. లక్షలాది మంది రైతులకు నీరందకుండా చేశారు. మీకు చిత్తశుద్ధి ఉంటే మీరు అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు పోలవరం పనులు ఏమేరకు చేశారో ప్రజలకు వివరించగలరా అన్నారు. జిల్లాలో చంద్రబాబు పర్యటన విజయవంతం కావడంలో జీర్ణించుకోలేని జగన్ పార్టీ నాయకులను ఉసిగొల్పి వైసీపీ లాయర్లను, విద్యార్థుల చాటున నకిలి జేఏసి పేరుతో వైసీపీ గుండాలను మా నాయకుని పర్యటనను అడ్డుకునే కుట్రా చేస్తారా ఇదేనా మీకు తెలిసిన ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేయాలని చుస్తున్నారు. చంద్రబాబు రాష్ట్రా ప్రజల శ్రేయస్సు కోసం పాడుపడతారని మీలా తగ్లక్ చర్యలు తీసుకోరని సోమిశెట్టి విమర్శించారు. ప్రజా సమస్యలను విస్మరించిన జగన్ పాలన నుంచి ప్రజలను కాపాడేందుకు ప్రజల మద్దతు కోరుతూ వచ్చేనెల 1వ తేది నుంచి 45 రోజుల పాటు "ఇదేమి కర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమంతో ప్రజల వద్దకు వెల్లడం వారి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని వివరించారు. ప్రజల మద్దతుతో రాష్ట్రంలో తిరిగి 160 సీట్లు గెలుచుకొని టిడిపి అధికారంలోకి రావడం, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తధ్యమన్నారు. జగన్ కలలు కంటున్న 175 సీట్లలో 5 సీట్లకు పరిమితం కావడం ఇంటికో జైల్లులో వెళ్లడం ఖాయమన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే ఆర్థర్

జూపాడుబంగ్లా ,నవంబర్ 22 ప్రభాతవార్త : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత ప్రభుత్వానికే దక్కుతుందని నందికొట్కూరు నియోజక వర్గం ఎమ్మెల్యే తొగూరు ఆర్థర్ అన్నారు. జూపాడుబంగ్లా మండలంలోని తూడిచెర్ల మజరా గ్రామాలైన కనకయ్య కొట్టాల, శంకరమల్లయ్య కొట్టాలలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటా తిరిగి ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించారు.సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఏ కుటుబానికి ఎంతెంత లబ్ది చేరుకుడం జరిగిందో వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన భాద్యత అధికారులపై ఉందన్నారు.ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లుతూ ప్రజలతో మమేకమై ప్రజాసమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పుల్లయ్యయాదవ్, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ మణిమంజరి, సూపరిన్‌డెంట్ జ్యోతి,సర్పంచ్ బాలమద్దిలేటి, ఏఓ కృష్ణారెడ్డి, ఏఈలు బషీర్, నాగేంద్ర, శ్రీనాథ్, ఎపిఎం అంబమ్మ, ఎపిఓ గౌరీబాయి, వైకాపా నాయకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

దిశ యాప్ పై అవగాహన కల్పించండి - సీఐ సుబ్బరాయుడు

– మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

మాట్లాడుతున్న సీఐ సుబ్బరాయుడు,ఎస్ఐ జగదీశ్వరరెడ్డి

బనగానపల్లె,నవంబర్22,ప్రభాతవార్త: మహిళల రక్షణ కోసం ప్రభుత్వం దిశ యాప్ తీసుకువచ్చిందని దీని పై గ్రామాల్లోని మహిళలకు అవగాహన కల్పించాలని గ్రామ మహిళా పోలీసులకు బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు, ఎస్ఐ జగదీశ్వరరెడ్డిలు సూచించారు.అలాగే గ్రామాల్లోని మహిళల రక్షణకై ప్రత్యేక శ్రద్ద పెట్టి వారికి అన్ని విధాలుగా అండగా ఉండాలని గ్రామ మహిళా పోలీసులకు వారు తెలిపారు.మంగళవారం వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గ్రామ మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు.గ్రామాల్లోని సచివాలయాల పరిధిలో ఉన్న గ్రామీణ మహిళలకు ఆపదలో ఉన్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వారిలో అవగాహన పెంపొందించాలని సూచించారు.గ్రామీణ మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అలాగే గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారి పై ప్రత్యేక నిఘా పెట్టి వారి కదలికల పై నిఘా ఉంచి తమ దృష్టికి తీసుకువస్తే వారి పై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ,ఎస్ఐలు సూచించారు. ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం,అన్ని గ్రామాల మహిళా పోలీసులు పాల్గొన్నారు.

సదరం శిబిరం సౌకర్యాలు ఎక్కడ

ఆదోని,నవంబరు 22,ప్రభాతవార్త : ఆదోని ఏరియా ఆసుపత్రి నందు జరిగే దివ్యాంగుల దృవీకరణ పత్రాల కొరకు నిర్వహించే సదరం క్యాంపులో సౌకర్యాలు ఎక్కడ అని బిజెపి జిల్లా కార్యదర్శి నాగరాజుగౌడ్,పట్టణ అధ్యక్షులు మహదేవ్‌లు ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ప్రశ్నించారు. మంగళవారం ఆసుపత్రి నందు పర్యటించి సదరం క్యాంపుకు వచ్చిన దివ్యాంగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదోని ఏరియా ఆసుపత్రి నందు ప్రతి మంగళవారం,శుక్రవారం సదరం క్యాంపు ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ సదరం క్యాంపుకు వచ్చే దివ్యాంగులకు కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. శిబిరం ఆసుపత్రి కిందకాకుండ మొదటి అంతస్తులో నిర్వహించడం వల్ల దివ్యాంగులు హాస్పిటల్‌లో మెట్లు ఎక్కడానికి నానా అవస్థలు పడుతున్నారన్నారు. కనీసం శిబిరానికి వచ్చే వారికి కుర్చీలు కూడా ఏర్పాటు చేయకపోవడంతో గత్యంతరం లేక నేలపై దివ్యాంగులు కూర్చుంటున్నారన్నారు. వెంటనే సదరం శిబిరాన్ని గ్రౌండ్‌ఫ్లోర్ నందు ఏర్పాటు చేసి శిబిరానికి వచ్చే దివ్యాంగులకు వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఉరుకుందుగౌడ్,కిసాన్ మోర్చ జిల్లాప్రధాన కార్యదర్శి నాగేష్‌లు పాల్గొన్నారు.

ఉప్పొంగిన యస్‌అర్‌బి నీటమునిగిన పంటలు

పంటలను పరిశీలిస్తున్న ఎడిఎ నిరంజన్

కోవెలకుంట్ల,నవంబరు 22,ప్రభాతవార్త : యస్‌అర్‌బిసి కాలువ నీరు అదికంగా రావడము కాలువ ఉప్పొంగడముతో దాని అనుసందానముగా సాగు చేసిన వందలాది ఎకరాల్లో పంటలు నీట మునగడముతో రైతులు లబోదిబో అంటున్న వైనము వల్లంపాడులో మంగళవారము చోటు చేసుకుంది. వివరాలోకి వెల్లితే కోవెలకుంట్ల మండలంలోని వల్లంపాడు గ్రామంలో రైతు ఖరీఫ్, రబీ సీజన్‌లో వందలాది ఎకరాల్లో మిరుప, శనగ, మినుము పంటలను సాగు చేశారు.అయితే మంగళవారము ఉన్నటుండి యస అర్‌బిసి కాలువ ఉప్పొంగడముతో రైతులు సాగు చేసిన పంటలు నీట మునిగారు. దీని తో రైతులు లబోదిబో అంటున్నారు. తమ ఇళ్లాలి మంగళసూత్రాలు బ్యాంకులో, ప్రవేటు వ్యక్తుల వద్ద తాకట్టు పెట్టి అప్పులు చేసి పంటలు సాగు చేస్తే అదికారుల అనాలోచిత చర్యల వల్ల పంటలు నీట మునిగాయని వాపోయారు.మిరప పంటకు ఇప్పటికే ఎకరాని రూ 20000వేల దాక పెట్టుబడిపెట్టామని అలాగే చాలా మంది రైతుల పొలాలను కౌలుకు తీసుకుని సాగు చేశారని కౌలు ఎకరానికి సుమారు 20000వేల వరకు వెచ్చించి సాగు చేశారని చెప్పారు. మొత్తం ఇప్పటికే రూ 40000 వరకు పెట్టుబడి పెట్టామని చెప్పారు.అలాగే శనగ, మినుము పంటలకు కూడా వేలాది రూపాయలు ఖర్చు చేశామని వాపోయారు.పంటలు నీటమునిగిన విషయం తెలియగానే ఎడిఎ నిరంజన్ వల్లంపాడుకు చేరుకుని పంటలను పరిశీలించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ యస్‌అర్‌బిసి కాలువ ఉప్పొంగిన మాట వాస్తవమే అందులో 35ఎకరాల్లో శనగ, 15 ఎకరాల్లో మినుము 50ఎకరాల్లో మిరప పంటలు నీట మునిగాయని చెప్పారు. పంటల నష్టము కొరకు ప్రభుత్వానికి నివేదిక పంపామని చెప్పారు.

విద్యుత్ తీగలు తగి షార్ట్ సర్క్యూట్

– కాలిబూడిదైన పరిగడ్డి – రూ.లక్ష దాకా ఆస్తినష్టం

కౌతాళం, నవంబర్22, ప్రభాతవార్త ; మండలంలోని పదులకుంట గ్రామంలో రైతు ముగితి ఈరన్న కోసం వల్లూరు గ్రామం నుంచి వరిగడ్డిని ట్రాక్టర్‌లో లోడ్ చేసుకొని తీసుకొస్తుండగా పదలకుంట గ్రామశివారులో విద్యుత్ తీగలు తగలడంతో అగ్ని ప్రమాదం సంభవించింది. వెంటనే మంటలు పెద్ద ఎత్తున చెలరేగాయి. గమనించిన ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ ఇంజన్ నుంచి ట్రాలీని వేరు చేశారు. అప్పటికే పూర్తిగా వరిగడ్డి కాలిపోయింది. ట్రాలీ టైర్లు, ట్రాలీ అగ్నికి ఆహుతయ్యింది. ఈ ప్రమాదంలో దాదాపు రూ.లక్ష దాకా ఆర్థిక నష్టం వాటిల్లినట్లు బాధితా రైతు ముగితి ఈరన్న వాపోయారు. ప్రభుత్వం బాధితా రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే విద్యుత్ తీగల ఎత్తును పెంచాలని విద్యుత్‌శాఖ అధికారులకు విన్నవించారు.

విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

సిబెళగల్,నవంబర్22,ప్రభాతవార్త: సిబెళగల్ మండల పరిధిలోని యనగండ్ల గ్రామానికి చెందిన బి.విశ్వనాథ్(20) మంగళవారం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు.యనగండ్ల గ్రామానికి చెందిన బి.రాజు,జయమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.ఈ కుటుంబంలోని పెద్ద కుమారుడు విశ్వనాథ్ దినచర్యల్లో భాగంగా గొర్రెలు కాచుకోవడానికి వెలుతుండగా తెగిపడిన విద్యుత్ తీగలను తగిలి మృతి చెందాడు.విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పెద్ద కుమారుడు మృతి చెందడంతో శోకసంద్రంలో మునిగిపోయారు.కుటుంబాన్ని ఆదుకుంటాడన్న పెద్ద క

సచివాలయం తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి

గడివేముల, నవంబర్22, ప్రభాతవార్త ; మండలంలోని చిందుకూరు గ్రామ సచివాలయాన్ని మంగళవారంనాడు జిల్లా పంచాయతీ అధికారి ఎ.శ్రీనివాసులు తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, సిబ్బంది ప్రతిరోజూ విధులకు తప్పక సమయానికి హాజరుకావాలన్నారు. అలాగే ఎంపీడీఓ, ఎస్‌డీజీ సర్వేను మంగళవారం సాయంత్రంలోగా పూర్తి చేయాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయసింహారెడ్డి, ఈఓపీఆర్‌డీ కాలిక్‌బాషా, పంచాయతీ కార్యదర్శి కరీం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్తికేయ సన్నిధిలో జడ్జి



జడ్జి కబడదికి జ్ఞాపికను అందచేస్తున్న నిర్వాహకులు

మద్దికెర,నవంబరు 22,ప్రభాతవార్త : మండల కేంద్రమైన మద్దికెరలోని కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోర్కెలు తీర్చే దేవుడు ఆరోగ్య ప్రధాత కొలిచిన వారికి కొంగుబంగారంగా సంతాన ప్రాప్తి అందించే శ్రీ కార్తికేయ స్వామిని అనంతపురం జిల్లా గుత్తి జడ్జి కబడది దర్శించుకున్నారు. కార్తీకమాసం చివరి మంగళవారం సందర్భంగా స్వామి వారిని దర్శించుకునేందుకు విచ్చేసినట్లు ఆమె తెలిపారు. ఆలయ నిర్వాహకులు ఎస్‌వి విజయప్రసాద్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జడ్జి కబడదికి తీర్థప్రసాదాలు అందచేశారు. అలాగే జడ్జిని శాలువా,పూలమాలతో సత్కరించి జ్ఞాపికను అందచేశారు. అదేవిధంగా కార్తీకమాస చివరి మంగళవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

అంగన్‌వాడి కేంద్రాలు తనిఖీ చేసిన జిల్లా శిశు సంక్షేమ అధికారిణి

పిల్లలతో భోజనం చేస్తున్న శిశు సంక్షేమ అధికారిణి కుమారి

పత్తికొండ,నవంబరు 22,ప్రభాతవార్త : మండల పరిధిలోని దేవనబండ గ్రామంలో అంగన్‌వాడి కేంద్రాలను జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి కెఎల్‌ఆర్‌ఎన్ కుమారి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడి కేంద్రంలో పిల్లల హాజరు పట్టిక, ఎత్తు,బరువును పరిశీలించారు. అలాగే పలు రికార్డులు పరిశీలించి అంగన్‌వాడి టీచర్లు,ఆయాలకు తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు. అలాగే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మద్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో మరుగుదొడ్లు,వంటగది,తాగునీటి వసతిని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

అక్రమణల్లో.. కమిషనర్ వర్సెస్ వైస్ చైర్మన్ వాగ్వివాదం

నంద్యాల, నవంబరు 22, ప్రభాతవార్త : నంద్యాల పట్టణాన్ని సుందరీకణగా తీర్చిదిద్దే భాగంలో కమిషనరు చింతా రవిచంద్రారెడ్డి ప్రతే్యక చర్యలు తీసుకొని అక్రమణలు న్యాయబద్ధంగాతొలగిస్తున్నారు. చిన్నపాటి వర్షానికి వర్షపునీరు మురుగు కాల్వల నుంచి రోడ్లపైకి వచ్చి ప్రజలు వాహనదా రులు అనేక ఇబ్బందులు పడుతన్నారన్న ఫిర్యాదుల మేరకు రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు అక్రమణల తొలగింపుకు పోలీసులు, మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు రంగంలోకి దిగారు. పలుచోట్ల అక్రమణలకు గురై ఫుట్‌పాత్‌లను అక్రమించిన శాశ్వత, తాత్కాలిక కట్టడాలను తొలగించారు. రైల్వేస్టేషన్ సమీపంలో ఒక మాజీ కౌన్సిలర్ ముడియం కొండారెడ్డి భవనం వద్ద అక్రమణలు తొలగించాలని వెళ్లారు. అక్కడ ఆ మాజీ కౌన్సిలరు చూపిన కాగితాలను చూసి నిబంధనల మేరకే ఉన్నాయని వెళ్తుండగా కౌన్సిలర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ అయిన పాంషావలి కమిషనర్‌తో బజారులో వాగ్వివాదం చేశారు. అక్కడ కూల్చాల్సిందే అంటూ పట్టుబట్టారు. నిబంధనల మేరకు ఉన్నాయి ఎలా కూలుస్తామంటూ కమిషనరు ప్రశ్నించారు. ఇరువురు అధికారుల ముందు పోలీసుల, ముందు ప్రజల ముందు వాదించుకోవడం విశేషం. కమిషనరు కోపద్రికుడై నీవు ఏవరు ప్రశ్నించడానికి అంటూ నిబంధనల మేరకు మా పనులు చేసుకుంటూ వెళ్తామంటూ చెప్పడంతో వెళ్లిపోయారు. ఓ అధికారిని ప్రజల ముందు బహిరంగంగా మాట్లాడడంతో ప్రజలు కౌన్సిలర్ పనితీరుపట్ల ఒకింత అసహనం వ్యక్తం చేశారు. సమస్యను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి దృష్టికి కమిషనరు రవిచంద్రారెడ్డి తీసుకెళ్లినట్లు తెలిసింది.

మహానందీశ్వరుని సన్నిధిలో ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్

మహానంది, నవంబరు 22, ప్రభాతవార్తః ప్రముఖ శైవ క్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం దక్షిణమధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ మిశ్రా మంగళవారం వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన ఆయనకు ఇఒ చంద్రశేఖర్‌రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకొని ఆలయంలో ప్రతే్యక పూజలు నిర్వహించారు. అలంకార మండపంలో వేదపండితుల ఆశీర్వచనం, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఘనంగా శ్రీ పద్మనాభతీర్థుల ఆరాధన వేడుకలు

- విశేష పంచామృతాభిషేకం చేసిన పీఠాధిపతి

- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

మంత్రాలయం,నవంబర్ 22,ప్రభాతవార్త: కర్ణాటక రాష్ట్రంలోని అనెగొందిలో వెలసిన శ్రీ పద్మనాభతీర్థుల ఆరాధన మహోత్సవం మంగళవారం ఘనంగాజరిగింది. మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ మహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా శ్రీ పద్మనాభతీర్థుల మూల బృందావనానికి పీఠాధిపతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష పంచామృతాభిషేకం, మహా మంగళ హారతి తదితర పూజలు చేశారు. శ్రీ గురుర్వభౌమ దాససాహిత్య ప్రాజెక్ట్ వారి ఆధ్యక్షతన భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బృందావనానికి పుష్పాలంకరణ చేసి, విధ్వాంసులతో ప్రవచనం అందించారు. అనంతరం బృందావనానికి పాదపూజ, మూలరాముల పూజ, అలంకార సంతర్పణ సేవ, భక్తులకు ముద్రదారణ చేసితీర్థప్రసాదాలు అందించి ఫల,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.

:బృందావనానికి ప్రత్యేక పూజలు చేస్తున్న పీఠాధిపతి

డిఇఓ రంగారెడ్డిపై కేసు నమోదు చేయాలని ఎస్సీకమిషన్ చైర్మన్ అదేశాలు

నంద్యాల విద్య, నవంబరు 22, ప్రభాతవార్తః ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డిపై బాధిత ఉపాధ్యాయులు ఎస్సీ కమిషన్ చైర్మన్ అధారాలతో ఫిర్యాదు చేయగా అదేశాలను ఉల్లంఘించడంతో ఎస్సీ చైర్మన్ విక్టర్ ప్రసాద్ డిఇఓపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదుచేయాలని ఉత్తర్వులు ఆర్‌సినం.5300-01-02/కెఆర్‌ఎన్‌ఎల్-ఎస్/ఎస్సీ/2022 ప్రకారం ఉత్తర్వులు జారీచేశారు. ఉమ్మడి జిల్లాలోని ఉపాధ్యాయులైన స్కూల్ అసిస్టెంటు హిందీపండిట్ కె సతీష్‌కుమార్ ఎస్ఎ లెక్కల ఉపాధ్యాయుడు ఎస్ ఆనంద్ ప్రభుత్వ స్కూల్ హెచ్ఎం శారదాదేవిలను డిఇఓ రంగారెడ్డి అక్రమంగా సస్పెండ్ చేశారని ఎస్సీ,ఎస్టీ

బాధితులు చైర్మన్ అదేశాలను చూపుతున్న దృశ్యం

కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. రెండు పర్యాయాలు విచారణ చేపట్టి అక్రమంగా సస్పెండ్ చేసిన వారిని విధుల్లోకి తీసుకోవాలని అదేశాలు జారీచేశారు. రెండు పర్యాయాలు విజయవాడలోని ఎస్సీ కమిషన్ చైర్మన్‌ముందు హాజరైన విద్యాశాఖ ఎడి శ్యామేల్‌పాల్ విధుల్లోకి తీసుకుంటామని రిపోర్టు సమర్పించారు. గత రెండు నెలల క్రితం చైర్మన్ జారీచేసిన అదేశాలను బేఖాతరు చేయడం ఇప్పటికి విధుల్లోకి తీసుకోకపోవడంతో సోమవారం ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు మరోసారి బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై అగ్రహించిన కమిషన్ చైర్మన్ ఎస్సీ, ఎస్టీ ప్రొటెక్షన్ అఫ్ యాక్టు 1989 సెక్షన్-4 ప్రకారం అట్రాసిటి కేసు నమోదుచేయాలని జిల్లా కలెక్టర్లకు, ఎస్పీలకు, ఎస్సీ, ఎస్టీసెల్ డిఎస్పీలకు అదేశాలు జారీచేశారు.

గడప గడపకు కార్యక్రమం ప్రజలకు మరింత చేరువ చేసింది..

:-మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి..

సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తున్న ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి

కోసిగి, నవంబరు 22 ప్రభాతవార్త : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేసిందని, ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, అందుతున్న తీరు అభినందనీయమని, అందుకున్న వారి స్పందన అనిర్వచనీయమని మంత్రాలయం శాసన సభ్యులు బాలనాగిరెడ్డి అన్నారు..మంగళవారం మేజరు గ్రామ కోసిగి 2వ సచివాలయం పరిధిలోగల మూడో వార్డులోని దళితవాడలో మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి, మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మలతో కలిసి ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి 81వ రోజు గడప గడపకు పర్యటించారు.. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఎంపీపీ లవకుశ ఈరన్న, మండల కన్వీనర్ బెట్టన్న గౌడ్, సింగల్ విండో అధ్యక్షులు మఠం మహాంతేష్‌స్వామిలతో ఎంఎల్ఎ కలసి దళితవాడలో ప్రతి ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల అమలు గురించి విచారణ చేసారు.. ముఖ్యంగా పేద ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీసారు.. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పరంగా లబ్ది చేకూర్చిన వివరాలతో రూపొందించిన కరపత్రాలను ఆయా కుటుంబ సభ్యులకు ఎంఎల్ఎ అందజేసారు.. అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పూర్తి మద్దతు ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు.. సంక్షేమ పథకాలు ఎవరికైనా అందకపోతే అర్హులు గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంఎల్ఎ సూచించారు. నియోజకవర్గంలోని 90 గ్రామ సచివాలయాలకు సంబందించి మంగళవారంతో సుమారు 34 సచివాలయాలు పూర్తి చేసినట్లు సమాచారం.. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకునేందుకు అవకాశం కలుగుతుందని ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి తెలిపారు..ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పందికోన వాణి, సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు, మాణిక్యరాజు, యువనాయకులు మఠం జగదీష్‌స్వామి, దళవాయి మంగమ్మ, సంజిపోగు రాజేష్, నాడిగేని నాగరాజు, పందికోన నాగేష్, హోళగుంద కోసిగయ్య, ఇంజనీర్లు మల్లికార్జునరెడ్డి, షేక్షావలి, ఐకేపి ఏపియం సత్యమ్మ, ఉపాధి ఏపివో జయరామ్, మెడికల్ అధికారి డాక్టర్ మనోజ్‌కుమార్, వ్యవసాయాధికారి రాజు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలింటర్లు, ఉపాధి పీల్డ్ అసిస్టెంట్లు లోకారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల మండల సర్వసభ్య సమావేశం

అదికారులను ప్రశ్నిస్తున్న మండల ఉపాద్యక్షురాలు

కోవెలకుంట్ల,నవంబరు 22,ప్రభాతవార్త : సమస్యలు అదికమైనప్పుడు, ఎన్ని సార్లు విన్నవించిన స్పందించని వేళ అసెంబ్లీలో గాని మీ అసెంబ్లీ లాంటిదైన మండల సర్వసభ్య సమావేషాల్లో స్వపక్షమే ఏకంగ ప్రతిపక్ష పాత్ర పోసిస్తారనేదానికి కోవెలకుంట్ల మండల సర్వసభ్య సమావేశమే ఇందుకు నిదర్శణము స్వపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు అదికారులు ఉక్కిబిక్కిరి అయ్యారు. మంగళవారము యంపిపి భీమిరెడ్డి రమాదేవి అద్యక్షతన మండల సర్వసభ్యసమావేశము ఉదయంయ 11గంటలకు నిర్వహించారు. ఇందులో అజెండాను ప్రకారము సభ్యుల వివరించాలని యంపిడిఓ మహమ్మద్ దౌలా కోరారు. దీనితో ఇళ్ల పట్టాల విషయంపై చర్చకు రాగా మండల కోఅప్షన్ సభ్యులు దిల్కుభాష ప్రశ్నిస్తు సాక్షత్తు మా నాయకుడు మన శాసన సభ్యులు కాటసానిరామిరెడ్డి అదేశాలు జారీ చేసిన ఇక్కడి రెవెన్యు శాఖ అర్హులకు ఇల్ల పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అరోపించారు. అలాగే మిద్దెలు, మేడలు ఉన్న వారికి ఇల్లస్థలాలు ఇస్తున్నారని అరోపించారు. దీనికి స్పందించి తహశీలుదారు పుష్పకుమారి సమాదానము ఇస్తు మీరు చెప్పిన లబ్దిదారుకలు ఇల్ల స్థలాలు ఇవ్వడానికి వారి పేరు విద్యుత్ బిల్లులు అదికంగా ఉన్నాయని అందుకే ఇవ్వలేదని చెప్పారు. దీనితో ఎవరికి సందించిని కరెంటు బిల్లు అదికంగా ఉన్నాయో వివరించాలని విద్యుత్ ఎఈ సుబ్రమణ్యను మండల కోఅప్షన్ సభ్యులు దిల్కు భాష ప్రశ్నించారు. దీనితో ఎఈ సమాదానము ఇస్తు వీరికి సందించిన కరెంటు బిల్లు ఎక్కువ లేదని సమాదానము చెప్పారు. గృహ నిర్మాణముపై చర్చరాగా అమడాల సర్పంచు మాట్లాడుతూ ఇక్కడ అ శాఖలో పని చేసే డిఈ పోన్ చేసిన స్పందించడము లేదని అన్నారు. సర్పంచు పోన్ చేస్తే స్పందించక పోతే ఇక సామాన్యులు పోన్ చేస్తే వారి గతేమిటని ప్రశ్నించారు. రెవెన్యుశాఖపై చర్చకుగా రాగా మండల ఉపాద్యక్షులురాలు మాట్లాడుతూ రేషన్ షాపులో చాలా కాలం నుండి బియ్యం తప్ప నూనె, కందిబేడలు, చెక్కర ఇవ్వడము లేదని ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దీనితో తహశీలుదారు సమాదానము ఇస్తు పై నుండి అవి సప్లయ్ కావడము లేదని చెప్పారు. ఐసిడియస్‌పై రచ్చకుగా సూపరువైజర్ నివేదిక వివరిస్తుండగా మండల కోఅప్షన్ సభ్యులు కలుగ చేసుకోని ప్రతి సమావేషానికి మీరే హాజరు అవుతున్నారు. మీ సిడిపిఓ రాదా అంటు ప్రశ్నించారు. సమవేషంలో అన్ని శాఖల అదికారులు పాల్గొన్నారు,

నంద్యాల జిల్లాలో మూడు లెప్రస్సీ కేసులు నమోదు - డాక్టర్ బాలాజి

జూపాడుబంగ్లా ,నవంబర్ 22ప్రభాతవార్త : నంద్యాల జిల్లాలో ఇప్పటి వరకు చేసిన లెప్రస్సీ సర్వేలో మూడు కేసులు నమోదు కావడం జరిగిందని నంద్యాల జిల్లా లెప్రస్సీ అధికారి డాక్టర్ ఎంఎస్‌వికె బాలాజి తెలిపారు. మండలంలోని పారుమంచాల, జూపాడుబంగ్లా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలోని గ్రామాల్లో జరుగుతున్న ఎల్‌సిడిసి సర్వేను మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదే విధంగా రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. మండలంలో జరుగుతున్న కుష్టు నిర్ధారణ కార్యక్రమాన్ని పరిశీలించిన అయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ భారతదేశంలో 51 శాతం కుష్టువ్యాధి గ్రస్థులుండంతో 2016 సంవత్సరం నుండి మన రాష్ట్రంలో లెప్రస్సీపై సర్వే చేయడం జరుగుతుందన్నారు. అయితే రెండేళ్లు కరోనా కారణంగా ఈ సర్వేకు బ్రేక్ పడిందన్నారు. జిల్లాలో వున్న 4,37,038 గృహాల సందర్శన కోసం 1574 సర్వే టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోమవారం నాటికి 2,20,157 గృహాలను సందర్శించి లెప్రస్సీ సర్వే చేయడం జరిగిందన్నారు. ఈ సర్వేలో 417 లెప్రస్సీ అనుమానత కేసులుగా నమోదు చేయడం జరిగిందన్నారు. అనుమానిత కేసులను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి వైద్యులు పరీక్షలు చేసిన అనంతరం వ్యాది నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. చర్మవ్యాదులున్న వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించాలని ఆయన వైద్యాధికారులను ఆదేశించారు..ఈ కార్యక్రమంలో జిల్లా టిబి అధికారి మల్లికార్జునరెడ్డి, పిఎంఓ విజయకుమార్,వైద్యాధికారులు గంగాధర్, మౌనిక, డిప్యూటీ హెచ్‌ఈఓ వై. గంగాధదర్, ఎంపిహెచ్‌ఈఓ సుబ్రమణ్యం, హెల్త్‌సూపర్‌వైజర్లు రాముడు, విజయలక్ష్మమ్మ, వైద్యసిబ్బంది పార్వతి, చెంచన్న,పుష్పావతమ్మ, సరిత ఆరోగ్య కార్యకర్త పద్మా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ పథకాల పంట - ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

తుగ్గలి,నవంబరు 22,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇంటింటా సంక్షేమ పథకాల పంట పండందని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గిరిగెట్ల గ్రామంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే జోరువానలో గడప గడపకు స్థానిక వైసిపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, రఘురామిరెడ్డిలతో పాటు వివిధ శాఖల అధికారులు,సచివాలయ ఉద్యోగులు,వాలంటరీలు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఆరాతీశారు. ప్రతి గడపలోనూ గ్రామప్రజలు ఎమ్మెల్యేను ఆప్యాయంగా పలకరించారు. కనిపించిన ప్రతిఒక్కరిని ఎమ్మెల్యే అమ్మ నేను మీ బిడ్డను మీ సమస్యలు పరిష్కరించేందుకు మీ గడపకు వచ్చాను మీకు ఏ కష్టం వచ్చినా నాతోచెప్పండి అక్కా బాగున్నారా..అన్నా బాగున్నారా..అని ఎమ్మెల్యే పలకరిస్తూ ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వార ఎంతమొత్తం లబ్ది చేకూరిందో తెలియజేసి బుక్‌లెట్‌ను వారికి అందచేశారు. అలాగే గ్రామంలో అంగన్‌వాడి కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే వైఎస్సార్ యంత్రసేవ పథకం ద్వారా పగిడిరాయికి చెందిన హనుమాన్ రైతుమిత్ర గ్రూపుకు ట్రాక్టర్‌ను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో అర్హులకు కాకుండ పచ్చచొక్కల వారికే ప్రభుత్వ పథకాలు అందించిందని గుర్తుచేశారు. వైసిపి ప్రభుత్వం గ్రామ,వార్డు వాలంటరీ,సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో పాలనలో సౌలభ్యం పారదర్శకత వచ్చాయన్నారు. వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయన్నారు. ప్రజలు గమనించి ప్రతిపక్షాలకు సరైన బుద్ధి చెబుతారన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వినర్ నాగేష్,జడ్ఎంటిసి పులికొండ నాయక్,వైస్ ఎంపిపిలు మల్లికార్జునరెడ్డి, ఎర్రనాగప్ప,ఉప్పరపల్లి,మారెళ్ల సింగిల్‌విండో అధ్యక్షులు విజయలక్ష్మి,అట్లా గోపాల్‌రెడ్డి,తుగ్గలి మోహన్‌రెడ్డి, రాతన ఉమామహేశ్వరరెడ్డి, పగిడిరాయి జగన్నాథ్‌రెడ్డి, అట్లా బసిరెడ్డి,రామకొండ సుదాకర్‌రెడ్డి,నాగభూషణం రెడ్డి,సురేంద్ర నాథ్‌రెడ్డి,కడవకుంట్ల అమర్‌నాథ్‌రెడ్డి,రాంపురం గంగాధర్, ఓబులేషు,శభాష్‌పురం రాఘవ రెడ్డి,రామాంజనేయులు,బద్రి, భీమానాయక్,గిరిగట్ల రాధాకృష్ణ,మధుసుదన్‌రెడ్డి,పక్కీరప్ప, ఈశ్వరప్ప, ఇస్మాయిల్,మున్నా,చెన్నంపల్లి రంజాన్‌లతో పాలు పలువురు పాల్గొన్నారు.

సచివాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీలు

చిప్పగిరి,నవంబరు 22,ప్రభాతవార్త : ప్రభుత్వ ఆదేశాలు సచివాలయ ఉద్యోగులు తూచా తప్పకుండ సమయపాలన పాటించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కలెక్టర్లకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసి,వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారను,ఆకస్మిక తనిఖీల ద్వారా తెలియజేస్తున్నప్పటికీ చిప్పగిరి మండలంలో అధికారులు ఆడిందే ఆట..పాడిందే పాటగా..తయారైంది. మండల పరిధిలోని రామదుర్గం గ్రామంలో మంగళవారం విలేకర్లు ఆకస్మిక తనిఖీ నిర్వహించగా ఉదయం 11గంటల సమయంలో వాలంటరీ శాంత్‌రాజు,సచివాలయ ఉద్యోగి,సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్‌లు మాత్రమే విధులు నిర్వహిస్తుననా ్నరు. పంచాయతీ కార్యదర్శి గాని,రెవెన్యూ కార్యాదర్శి గాని ఇతరిత్ర ఉద్యోగులు ఎవరూ లేకపోవడంతో కార్యాలయం బోసిపోయింది. కొందరు గ్రామస్తులు విలేకర్లతో మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని ఇష్టానుసారంగా విధులకు వచ్చి వెళ్తుంటారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు అన్ని మండలాల్లో,అన్ని సచివాలయాల్లో అమలవుతున్నప్పటికీ చిప్పగిరి మండలంలోని కొన్ని గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులు విధి నిర్వహణలో ఇష్టానుసారంగా

సారా తయారీదారులకు జీవనోపాధిని కల్పించండి - జిల్లా కలెక్టరు అదేశాలు

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టరు

నంద్యాల, నవంబరు 22, ప్రభాతవార్తః నంద్యాల జిల్లా పరిధిలో సారా తయారీదారులపై పట్టుబడి కేసులు నమోదుచేస్తున్నారు. అటువంటి వారికి ప్రత్యామ్నాయంగా జీవనోపాధి కల్పించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో డిఆర్‌డిఎ వైకెపి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రడ్డి, డా్వమా పిడి రామచంద్రారెడ్డి, ఎల్‌డిఎం సత్యనారాయణ, జిల్లా ఉపాధి కల్పనా అధికారి సోమశివారెడ్డి, ఐటిడిఎ పిఓ మురళీ, ఎస్సీ, ఎస్టీ, బిసి కార్పొరేషన్ ఎగ్జీకూ్యటివ్ డైరెక్టర్లు, ఎక్సైజ్ డిపార్టుమెంట్ అధికారి శ్రీదర్‌రావులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జీవనోపాధి కోసం సారా తయారుచేసి అమ్ముకుంటు పట్టుబడ్డ వారందరికి జీవనోపాధి కల్పించాలని అదేశించారు. మన జిల్లాలో ఈరోజు వరకు 164 మంది సారా తయారుచేసి అమ్ముతూ పట్టుబడిన కుటుంబాలను సర్వేచేసి ఇప్పటివరకు 66 మందికి ప్రతా్యమ్నాయంగా జీవనోపాధి కల్పించడం జరిగిందని తెలిపారు. మిగిలినవారికి కూడ సర్వేచేసి లిక్కర్ అమ్ముకుండ ఉండడం కోసం జిల్లాస్థాయి అధికారులు, డిపార్టుమెంటు అధికారులు తప్పనిసరిగా చర్యలు తీసుకొని వారికి జీవనోపాధి కలి్పంచాలని అదేశించారు. కార్యక్రమంలో జిల్లా నలుమూలల అధికారులు పాల్గొన్నారు.

తిరుపతి నుండి చెన్నైకి రైళ్లు వేయించండి

రైల్వే జిఎంకు పుష్పగుచ్చంతో స్వాగతం పలికిన ఎమ్మెల్యే, ఎంపీ

నంద్యాల క్రైం, నవంబరు 22, ప్రభాతవార్తః నంద్యాల నుండి తిరుపతి, చెన్నైకి రైలు కొనసాగిస్తే ప్రయాణికులకు బాగుంటుందని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల రైల్వే స్టేషన్‌ను రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్ పర్యటనలో భాగంగా జిఎంను ఎమ్మెల్యే, ఎంపీ కలిసి వినతిని అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుపతికి రైలు వేయడం ద్వారా ప్రతిరోజు వందలాది మంది ప్రయాణికులతో నిండిపోతుందని ఈనేపథ్యంలో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేసు్తన్నారన్నారు. తిరుపతిలో దాదాపు 8 గంటల వరకు ఖాళీగా ఉంటుందని అందువల్ల తిరుపతి నుంచి చెన్నై వరకు రైలును తిప్పితే ప్రయాణికులకు ఎంతో అనుకూలంగా ఉంటుందని చెప్పారు. స్పందించి రైల్వే జిఎం సానుకూలంగా స్పందిచారు. నంద్యాలపట్టణంలో మూడు ప్రాంతాల్లో మూలసాగరం, నూనెపల్లి, పొన్నాపురం ట్రాఫిక్ రద్దీ తగ్గించడానికి అండర్‌పాసులు అడగడం జరిగింది. రైల్వేస్టేషన్ పక్కనున్న డ్రైనేజిలను శుభ్రం చేయాలని కోరారు. రైల్వేస్టేషన్‌ను సుందరీకరణంగా ఏర్పాటు చేయడంతో ఇక్కడున్న ప్రాంత ప్రజలు ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. వినతులకు స్పందించిన జిఎం అండర్ పాసుల అభివృద్ధిపై పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు.

శిల్పా సేవా